నవతెలంగాణ
మెదక్

1

సోమవారం | 30 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

ఎన్పీఆర్డీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లేశం



నవతెలంగాణ-జోగిపేట

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జోగిపేట పట్టణానికి చెందిన తాళ్ల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఇటీవల జరిగిన సంఘం జిల్లా 3వ మహాసభలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కమిటీలో అందోల్ డివిజన్ నుంచి ఉపాధ్యక్షులుగా మన్నే పోచయ్య, సుభాష్ నాయక్, సహాయ కార్యదర్శులుగా సాయమ్మ, రాంచందర్, జిల్లా కమిటీ సభ్యులుగా రమాదేవి, నాగయ్య, కృపవరం, శ్రీనివాస్ గౌడ్, ఖలీల్ మియాను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. జిల్లాలో వికలాంగులు ఎదుర్కొంటున్న 23రకాల సమస్యలపై తీర్మానం చేసినట్టు చెప్పారు. ఈ తీర్మానాల అమలు కోసం ఉద్యమం చేస్తానన్నారు. పెన్షన్ పెంపు, విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్, స్వయం ఉపాధి రుణాలు, చట్టాల అమలుకోసం పోరాటాలు చేస్తామన్నారు. హక్కుల సాధన కోసం వికలాంగులు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు.

5 నెలలుగా తప్పిపోయిన తాతపాపన్ పల్లి గ్రామస్తుడు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీకి చెందిన 2వ వార్డు తాతపాపన్ పల్లి గ్రామానికి చెందిన కుర్మ శ్రీశైలం గత ఐదు నెలలుగా తప్పిపోయినట్లు భార్య కుర్మ లక్ష్మీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ శివానంద్ ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం కుర్మ శ్రీశైలం పెద్ద కూతురు రేఖ గత రెండు సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకున్నది. అప్పటి నుంచి శ్రీశైలం మతిస్థిమితం లేకుండా త్రాగుటకు బానిసయ్యాడు. సంవత్సరం క్రితం భార్య లక్ష్మిని విపరీతంగా బూతులు తిట్టి కొట్టి ఇబ్బందులకు గురిచేయడంతో ఆమె కూతురుతో సహా తన పుట్టింటికి వెళ్లిపోయింది. ఆ తర్వాత కొన్ని నెలలుగా భర్త శ్రీశైలం గురించి చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల వద్ద, ఇతర ప్రాంతాలలో ఆయన భార్య ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. లక్ష్మీ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివానంద్ తెలిపారు.

ఆగని పోరాటం



- నష్టపరిహారం, పూర్తి ప్యాకేజి అందించాలని ఆందోళన
- పేదల కడుపు కొట్టి కార్పోరేట్‌కి కట్టబెట్టారని ఆవేదన
- కాగితాల్లోనే ఇంటి స్థలాలు, పొజిషన్ చూపని అధికారులు

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని వర్గల్ గ్రామ శివారులో నిర్మాణ దశలో ఉన్న పరిశ్రమ వద్ద రైతులు తమకు పూర్తి నష్టపరిహారం అందించాలని గత వారం రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నారు. వర్గల్ మండల వ్యాప్తంగా టీజీఐఐసీ (తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో అవుసులోని పల్లి, చౌదర్‌పల్లి, వర్గల్, రామక్కపేట, మల్లారెడ్డి పల్లి, నగరం తాండ, గ్రామాల్లో భూములను పారిశ్రామిక వాడల అభివృద్ధి కోసం 2020వ సంవత్సరంలో రైతుల నుంచి సేకరించారు. 1495, 1510 సర్వే నెంబర్ స్థలంలో 783 ఎకరాల భూమిని సేకరించి అందులో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారు. ప్రస్తుతం ఆ స్థలంలో పరిశ్రమలు నిర్మాణ దశలో ఉన్నాయి.

రైతులకు ఎకరం భూమికి రూ.10 లక్షల నష్టపరిహారం, ఎక్కువ భూమి కోల్పోయిన వారికి 250 గజాల ఇంటి స్థలం, తక్కువ భూమి కోల్పోయిన వారికి 120 గజాల ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చారు. రైతులకు నష్టపరిహారం ఇచ్చే సమయంలో అధికారులు సర్వే నిర్వహించి భూమి విస్తీర్ణం ప్రాతిపదికన నష్టపరిహారం చెక్కులను రైతులకు అందజేశారు. నష్టపరిహారం అందించే సమయంలో అవకతవకలు జరిగాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. తమకు ఉన్న భూమికి పూర్తి నష్టపరిహారం ఇవ్వలేదని, తక్కువ నష్టపరిహారం ఇచ్చారని, కొంతమందికే ఇంటి స్థలాలు ఇచ్చారని, ఇచ్చిన ఇంటి స్థలం కాగితాల్లోనే ఉంది ఎక్కడ ఉన్నదో ఇప్పటి వరకు హద్దులు చూపలేదు. తమ ఇంటి స్థలం ఎక్కడ ఉన్నదో తెలియక బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఎక్కువ భూమి కోల్పోయిన ఉమ్మడి కుటుంబ సభ్యులకు ఇంటి స్థలాలు కేటాయించలేదని వాపోతున్నారు. తమకు నష్టపరిహారం పూర్తిగా చెల్లించేంత వరకు ఆందోళన విరమించబోమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల విలువచేసే భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని తెలిపారు. తమ భూముల్లో పరిశ్రమలు వస్తే తమ పిల్లలకు ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయని ప్రభుత్వం చెబితే ఎన్నో ఏండ్లుగా తాత, ముత్తాతల, వారసత్వంగా వచ్చిన భూమిని త్యాగం చేశామని, ప్రభుత్వం మా సమస్యను గుర్తించి పూర్తి నష్టపరిహారం అందించాలని, ఇంటి స్థలాల కేటాయింపులో పూర్తి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

మా ఇంటి స్థలాలు ఎక్కడ ఉన్నాయో తెలియదు

- శ్రీనివాస్ (భూ నిర్వాసితుడు)

మాకు 2 ఎకరాల భూమి ఉంటే 1 ఎకరం భూమికి మాత్రమే పరిహారం అందజేశారు. మాకు కేటాయించిన ఇంటి స్థలం కాగితాలకు మాత్రమే పరిమితమైంది. పొజిషన్ ఎక్కడ చూపించలేదు. మా స్థలాలు ఎక్కడ ఉన్నాయో..? మాకు ఇంతవరకు తెలియదు. మాకు న్యాయం జరిగేలా ప్రభుత్వం సహకరించాలి.

పూర్తి పరిహారం ఇవ్వలేదు

డి.నర్సమ్మ

మాది 3 ఎకరాల భూమి ప్రభుత్వం తీసుకుంది. అందుకుగాను 1 ఎకరం భూమికి మాత్రమే నష్టపరిహారం చెక్కులు అందజేశారు. మాకు పూర్తి భూమికి నష్టపరిహారం వచ్చేలా చూడాలి. మా పిల్లలకు ఉపాధి లభిస్తుందని పరిశ్రమలకు భూమిని ఇచ్చాం. ఇప్పుడు రోడ్డున పడ్డాం. ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించాలి.

మాకు పూర్తి నష్టపరిహారం అందేలా చూడాలి

బి.ఇందిరమ్మ

మా పూర్వీకుల ఆస్తి 2 ఎకరాల భూమి ఉండేది. అందులోనే వ్యవసాయం చేసుకునేవారం. నాలుగేళ్ళ క్రితం ప్రభుత్వం మా భూమిని తీసుకుంది. 1 ఎకరం భూమికి మాత్రమే డబ్బులు ఇచ్చారు. మేము ముగ్గురు వారసులం, అందరికీ కలిపి ఒకే ఇంటి స్థలం ఇచ్చారు. మాకు పూర్తి నష్టపరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

నిర్వాసితులకు పూర్తి పరిహారం అందింది

బాలరాజు, వర్గల్ తహసీల్దార్

టీజీఐఐసీ కోసం సేకరించిన భూ నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం అందజేసాం. ఇంటి స్థలాల కేటాయిపులో కొంతమంది రైతులకు తక్కువ ఇంటి స్థలాలు వచ్చాయని చెప్పడంతో వారి జాబితాను ఉన్నత అధికారులకు పంపించాం. కేటాయించిన ఇంటి స్థలాలకు సంబంధించి వారికి పొజిషన్ చూపేలా ప్రయత్నం చేస్తున్నాం.



సారూ...
మా బాధ పట్టించుకోరూ...

పేరుకే ఆదర్శ పాఠశాల.. అక్కడ అన్నీ సమస్యలే

- ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల అవస్థలు
- అధికారుల నిర్లక్ష్యం.. కనీస సౌకర్యాలు కరువు
- హవేలిఘనపూర్ ఉన్నత పాఠశాల మరుగుదొడ్ల దుస్థితి
- నిధులు ఉన్నా ముందుకు రాని కాంట్రాక్టర్‌లు



నవతెలంగాణ - హవేలీ ఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్లేందుకు పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కింద నిధులు మంజూరు చేస్తే సంబంధిత అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఆరు నెలల నుంచి పనులు జరగకపోవడంతో హవేలి ఘనపూర్ పాఠశాలలో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. .హవేలి ఘనపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.గతంలో జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించినప్పుడు నిధులు మంజూరు చేశానని పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపినా ఆ శాఖ అధికారుల తప్పిదంతోనే ఈ పరిస్థితి నెలకొంది. మెదక్ జిల్లాలోనే అత్యధిక విద్యార్థులు ఉండే పాఠశాలల్లో ఇదొక పాఠశాల చుట్టుపక్కల 20 గ్రామాలతో పాటు మెదక్ పట్టణం నుంచి కూడా సుమారుగా 540 మందికి పైగా విద్యార్థులు ఈ పాఠశాలకు వచ్చి చదువుకుంటారు.ఈ పాఠశాలలో 232 మంది విద్యార్థినీలు ఉన్నారు. విద్యార్థులకు కనీస వసతులైన మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులకు గురవువుతున్నారు. పాఠశాల మొత్తంలో విద్యార్థినులకు ఒక యూనిట్ మరుగుదొడ్లు ఉన్నాయని విద్యార్థులు తెలిపారు. ఆ మరుగుదొడ్లు కూడా వాడుకోవడానికి వీలుగా లేవని అందువల్ల ఎన్నో అవస్థలు పడుతున్నామని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినిలు విశ్రాంతి సమయంలోనే మూత్రశాలకు వెళ్లాలంటే అమ్మాయిలు ఒకరికి ఒకరు అడ్డుగా ఉండి వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. తమ బాధలు పట్టించుకునే అధికారులు కూడా లేని దుస్థితి నెలకొందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు మెరుగైన వసతులు కల్పించాలని అమ్మ ఆదర్శ బడి అనే కార్యక్రమం ఎంతో పకడ్బందీగా నిర్వహిస్తున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారనే వాదన బలంగా వినిపిస్తుంది. ప్రతి ఒక్క రాజకీయ నాయకులు, అధికారులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చదివించాలని పదే పదే చెప్తున్న కనీస వసతులు కరువవుతున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండల కేంద్రంలోని ఈ ఒక్క పాఠశాలనే కాకుండా ప్రతి పాఠశాలలో ఏదో ఒక సమస్య వెంటాడుతూనే ఉంది. అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని కనీస వసతులైన మంచినీరు, టాయిలెట్స్ ప్రతి పాఠశాలకు అందించాలని విద్యార్థిల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. 21 యూనిట్లకు 64 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు -ామినేషన్ కింద పనులు చేపట్టవలసి ఉండగా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఇలా జరిగిందని మరికొంతమంది ఆరోపిస్తున్నారు. ఆరు నెలల క్రితమే 21 యూనిట్లకు రూ.64 లక్షలు మంజూరు కాగా పనులు ప్రారంభించడంలో జాప్యం ఎందుకు జరిగిందని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పర్యవేక్షించే పిఆర్ నిర్లక్ష్యంతోనే పనులు జరగలేదని ఆరోపిస్తున్నారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పందించి విద్యార్థులకు మరుగుదొడ్లను నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఈ విషయమై పిఆర్ ఏఈ సల్మాన్‌ను వివరణ కోసం ఫోన్‌లో సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని ఆయా గ్రామాల్లో వివిధ కారణాలతో మరణించిన బాధిత కుటుంబాలను ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఇందులో భాగంగా అర్హులైన అబ్దిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రంగంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పాడేపు నారాయణ కుమారుడు నిఖిల్, తుక్కాపూర్ గ్రామానికి చెందిన దొడ్లె అనంతప్ప ఇటీవల అనారోగ్యంతో మరణించడం బాధాకరమన్నారు. వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు మేఘమాల సంతోష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా, డీసీఎంఎస్ వైస్ ఛైర్మెన్ అరిగె రమేష్ కుమార్, రంగంపేట సహకార సంఘం వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం, సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, మాజీ ఆత్మకమిటి డైరెక్టర్ ఆంజనేయులు, పీఏసీఎస్ డైరెక్టర్లు భాగా రెడ్డి, పుల్ల బోయిన మల్లేష్, సోమ నర్సింలు, నాయకులు విఠల్ రెడ్డి, రవీందర్ దుర్గేశ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నయీం ఉద్దీన్, బారాసా సీనియర్ నాయకులు సత్యం గౌడ్, సూరారం నర్సింలు, షేక్ హుస్సేన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట ఐఎంఏ అధ్యక్షులుగా డాక్టర్ చందర్

నవ తెలంగాణ - సిద్దిపేట

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సిద్దిపేట బ్రాంచ్ అధ్యక్షులుగా డాక్టర్ చందర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ భాస్కర్, జనరల్ సెక్రెటరీగా డాక్టర్ గణేష్ వెనిశెట్టి, జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ బాబు, డాక్టర్ అరుణ్ సంతోష్, కోశాధికారిగా డాక్టర్ ప్రణీత్ కుమార్, స్టేట్ కౌన్సి ల్ మెంబర్స్‌గా డాక్టర్ సతీష్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రామ్మోహన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ఆనంద రాజ్, వేణుగోపాల్ చారి, సంపత్, వీరన్న, కొండా శ్రవణ్ కుమార్, సురేష్ రెడ్డి, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్గా శివరామాచారి, దుర్గా రెడ్డి, ఎఫ్ బి ఎస్ కౌన్సిల్ మెంబర్గా శివానందం, ఎఫ్ ఎస్ ఎస్ కౌన్సిల్ మెంబర్గా దేవేందర్, మహేష్ పోరెడ్డి ఎన్నికయ్యారు.

సామాజిక సేవలో అందరు భాగస్వాములవ్వాలి

పటాన్‌చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి

అమేధ హాస్పిటల్స్ సౌజన్యంతో, మంజీరా విజ్ఞాన్ కేంద్రం (ఎంవికె) సీఐటీయూ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-పటాన్‌చెరు





నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతీ ఒక్కరు ఏదో ఒకరకంగా సామాజిక సేవలో భాగస్వాములవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి ఉంటుందని పటాన్‌చెరు సీఐ ప్రవీణ్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో అమేధ హాస్పిటల్స్ సౌజన్యంతో మంజీరా విజ్ఞాన్ కేంద్రం (ఎంవికె) సీఐటీయూ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఆదివారం నిర్వహించారు. వందమందికి పైగా పలు రకాల వైద్య సేవలతోపాటు ఉచిత మందులు, టెస్టులు నిర్వహించారు. అవసరమైన వారికి హాస్పిటల్‌కి రెఫర్ చేశారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాల్లో కొంతమేర వైద్యం అందుబాటులో ఉన్నప్పటికీ రూరల్ ఏరియాలో అవగాహన లేమితో ప్రజలు ప్రీ డయాబెటిక్, డయాబెటిక్ వంటి రోగాల బారిన పడుతు లక్షల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఇలాంటి క్యాంపులు ఏర్పాటు చేసి.. వారికి అవగాహనతో పాటు చైతన్యం కలిగించాలన్నారు. అమేధ హాస్పిటల్స్ డైరెక్టర్ రాజేంద్ర మాట్లాడుతూ.. పటాన్‌చెరు పట్టణంలో హాస్పిటల్ పెట్టిన రోజు నుంచి కార్మికులు, పేద, మధ్యతరగతి వాళ్లకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఇక ముందు కూడా సామాజిక సేవ కార్యక్రమంలో తాము భాగస్వాములవుతామన్నారు.అందరి సహాయ సహకారాలతో ఇలాంటి మెడికల్ క్యాంపులు మరిన్ని నిర్వహిస్తామన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎంవికే ఫౌండర్ రాజయ్య మాట్లాడుతూ.. ప్రయివేటు హాస్పిటల్ వైద్యం అంటేనే ఖరీదైనదిగా భావిస్తున్న ఈ రోజుల్లో అన్ని సదుపాయాలతో 24 గంటలు వైద్య సేవలు అందిస్తూ అట్టడుగు బడుగు జీవుల్లో వెలుగు నింపుతున్న అమేధ హాస్పిటల్స్ యజమాన్యాన్ని అభినందించారు. మంజీరా విజ్ఞాన్ కేంద్రం(ఎంవికె) కన్వీనర్, కో కన్వీనర్ అర్జున్,అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ.. తమ సంస్థ సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా విస్తరి స్తామన్నారు.కార్యక్రమంలో డాక్టర్ ధనంజయ్, రాజ శేఖర్, చిరంజీవి, సీఐటీయూ నాయకులు వాజిద్ అలీ, పాండు రంగారెడ్డి నాగేశ్వరరావు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి

- డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో రోడ్లు మరమ్మత్తులు చేయించాలి
- నర్సాపూర్‌లో పీజీ కళాశాలకు స్థలం కేటాయించాలి
- రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలనీ సీపీఎం డిమాండ్
- సీపీఐ(ఎం) ఏరియా మహాసభలో జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం



నవతెలంగాణ-నర్సాపూర్

అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం డిమాండ్ చేశారు. ఆదివారం నర్సాపూర్ మండల కేంద్రంలోని యాదవ ఫంక్షన్ హాలులో జరిగిన నర్సాపూర్ ఏరియా 2వ మహాసభ జరిగిన సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. గత 3 సంవత్సరాల కాలంలో జరిగిన పార్టీ కార్యక్రమాలు, అనుభవాలను సమీక్షించుకుని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం జరిగిందన్నారు. అలాగే ఈ మహాసభ సందర్భంగా పార్టీ నాలుగు తీర్మానాలను చేసిందన్నారు. పట్టణ కేంద్రంలో అర్హులైన పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూంలు కేటాయించాలని డిమాండ్ చేశారు. డివిజన్ పరిధిలో కొండపోచమ్మ కాలువ ప్రభుత్వం నిర్మాణం పనులు ప్రారంభించిందన్నారు. త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతుల కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నష్ట పరిహారం ఇవ్వక పోతే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ప్రభుత్వం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి రైతుల సమక్షంలో నష్టపరిహారం నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూమికి భూమి, ఇంటికి ఇల్లు, ఇంటికో ఉద్యోగం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పీజీ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసినప్పటికి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి ఇప్పటి వరకు స్థలం కేటాయించలేదన్నారు. పీజీ కాలేజీ లేకపోవడం వల్ల కళాశాలలో ఉన్న కోర్సులు అన్ని ఎత్తి వేస్తున్నారన్నారు. దీంతో నర్సాపూర్ డివిజన్ పరిధిలోని విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పీజీ కళాశాలకు స్థలం కేటాయించి నిర్మించాలని డిమాండ్ చేశారు. నర్సాపూర్ ఏరియా పరిధిలో పలు ప్రాంతాల్లో రోడ్లు లేవని, ఉన్న రోడ్లు గుంతలమయంగా మారాయన్నారు. వర్షాలు పడితే రోడ్లు అన్ని పాడై గ్రామాలకు బస్సులు వెళ్లకపోవడం వల్ల విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. ఆటోలలో వెళ్ళాలన్న తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. మండల పరిధిలో రోడ్లు మరమత్తులు చేయాలని, విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు నర్సమ్మ మల్లేశం, బస్వరాజు, ఏరియా కమిటీ కార్యదర్శి కడారి నాగరాజు , జిల్లా కమిటీ సభ్యులు మల్లేశం, వాసు, నాయకులు గౌరయ్య, దాసు, పోచయ్య, సాయిలు, రాములు, తదితరులు పాల్గొన్నారు

సింగూరు జలాలు సంగారెడ్డి జిల్లా సాగుకు ఇవ్వాలి

ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి



సింగూరు జలాలు సంగారెడ్డి జిల్లా సాగుకు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కేవల్ కిషన్ భవన్లో ఆదివారం జరిగిన సమామేశంలో ఆయన మాట్లాడుతూ..ఏండ్లు గడుస్తున్నా సింగూరు జలాలు సంగారెడ్డి జిల్లాకు ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. సింగూరు జలాలు సంగారెడ్డి జిల్లా ప్రజల హక్కు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా సాగుకు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు అర్హులైన పేదలందరికీ ఇవ్వాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రోడ్లన్నీ పాడై గుంతలు పడుతుంటే జిల్లా అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే గుంతల రోడ్లన్నీ బాగు చేయాలన్నారు. నేషనల్ హైవే పైన ఉన్న గుంతలు వెంటనే పూడ్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.యాదగిరి, ఎం. నర్సింహులు, నాయకులు రాజయ్య, ప్రభాకర్, సత్తయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కష్టకాలంలో ప్రజలను ఆదుకునేది కమ్యూనిస్టులే

సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి యాదగిరి

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసేది సీపీఐ(ఎం) మాత్రమేనని పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం.యాదగిరి అన్నారు. శాఖ మహాసభల సందర్భంగా న్యూ బస్టాండ్ దగ్గర ఉన్న పార్టీ జెండాను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆదుకోవడంలో.. కమ్యూనిస్టులు ముందు ఉంటారన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజలను అంటిపెట్టుకొని ఉండేది కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. కరోనాకాలంలో కమ్యూనిస్టు దేశాల్లో ప్రజలకు మంచి సేవలు అందాయన్నారు. చైనా ఇతర దేశాలకు మందులు పంపిణీ చేస్తే, క్యూబా డాక్టర్లను పంపించిందని గుర్తు చేశారు. భారతదేశంలో కూడా సీపీఐ(ఎం) ఆఫీసులన్నీ కరోనా కేంద్రాలు చేశారని గుర్తు చేశారు. ఇవేకాక వరదలు వచ్చినా కరువులొచ్చిన ప్రజల వెంట ఉండేది కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. అందుకే కమ్యూనిస్టులను అధికారంలో ఉంచాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా వామపక్షం వైపు ప్రజలు చూస్తున్నారని.. భారతదేశంలో కూడా ప్రజలు వామపక్షాల వైపు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో మరిన్ని పోరాటం చేసేందుకు వామపక్షాలకు అవకాశం వస్తుందని.. అందులో సీపీఐ(ఎం) ప్రధాన భూమిక పోషించాలన్నారు. భవిష్యత్తు పోరాటాలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హనుమంతు,లక్ష్మన్ దుర్గయ్య, మధు,రాజు మల్లేశం, శివ, రాజేష్ నాగరాజు, దత్తు తదితరులు పాల్గొన్నారు.

భయం గుప్పిట ఐకేపీ ఉద్యోగులు!

భవనంపై ఉన్న పిల్లర్ల ఇనుప కడ్డీలకు తాకుతున్న 11 కె.వి విద్యుత్ వైర్లు

- నెలలు గడుస్తున్నా పరిష్కరించని వైనం

నవతెలంగాణ-ఝరాసంగం



మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి భవన ఉద్యోగులు భయం గుప్పెట.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్నారు. ఈ భవనంలో ప్రతీరోజు మండల సమైక్య, వివిధ గ్రామాల పొదుపు సంఘాల మహిళలు సమావేశాలు నిర్వహిస్తారు. అయితే పక్కనే ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సంబంధించిన 11 కె.వి కరెంటు తీగలు ఈ భవనంపై ఉన్న పిల్లర్ల ఇనుప కడ్డీలకు తాకుతున్నాయి. దాంతో భవనం మొత్తం కరెంటు షాక్ వస్తున్నదని అటు అధికారులు, ఇటు మహిళా సంఘాల సభ్యులు భయంతో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో.. భవనం గోడలు తడిసిముద్దయి భవనమంతటా ఎర్తింగ్ వస్తున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించాలంటూ పలుమార్లు గత సర్వసభ్య సమావేశాల్లో విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్‌కి విన్నవించినా పట్టించుకోవడంలేదని ఏపీఎం బాలక్రిష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సేవలు అందించే భవనాలకే రక్షణ కల్పించకుండా పోతే ఇక సాధారణ ప్రజల కరెంటు సమస్యలను ఎలా పరిష్కరిస్తారు..?అని మహిళా సంఘాల సభ్యులు విద్యుత్ అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించాలని మహిళా సంఘాల సభ్యులు, ఉద్యోగులు కోరుతున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ - నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయిన పొన్నబోయిన దేవరాజు కుంటుంబానికి బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంఠ తిరుపతి రెడ్డి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మండల మాజీ కో ఆప్షన్ మహమ్మద్ గౌస్. గ్రామ సీనియర్ నాయకులు దుబ్బరాజ గౌడ్. పర్షగౌడ్. బాలరాజు. సిద్దరాములు. వీరయ్య. ఆంజగౌడ్. పెద్ద అంజాగౌడ్. కె. యాదగిరి. బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ పాత్రికేయ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-తూప్రాన్ : బలహీనుల, అసహాయులకు అండగా నిలవడమే పత్రికల ప్రధాన లక్ష్యమని సీఎండీ గిరీష్ కుమార్ సంఘీ పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పూర్వ మిత్రుల సమ్మేళనం కార్యక్రమం శివశంకర్ అధ్యక్షతన హత్నూర మండలంలోని మల్కాపూర్ చౌరస్తా లోని వి ఎస్ ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరీష్ కుమార్ సంఘీ , పూర్వ పాత్రికేయ మిత్రులు మన కర్తవ్యం ఎం.డి జానకిరామ్ సిఆర్, సీనియర్ జర్నలిస్ట్ పెద్దిగారి నగేష్, శివ శంకర్ రావు, రామకృష్ణ రెడ్డి, అన్వర్ హుసేన్, రాజగోపాల్, బాల్ చందర్, చంద్ర శేఖర్ రెడ్డి, కనకరాజు,సుమారు 100మంది పాల్గొన్నారు.

రాజేందర్ భౌతికకాయానికి పలువురి నివాళి..

నవతెలంగాణ-జహీరాబాద్



మండలంలోని అల్లిపూర్ ఎంపీటీసీ రాజేందర్ ప్రసాద్ మృతి చెందారు. విషయం తెల్సుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, టీఎస్ ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్‌లు అల్లీపూర్‌లోని రాజేంద్ర ప్రసాద్ ఇంటికి వేర్వేరుగా వెళ్లి నివాళ్లర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితోపాటు నియోజకవర్గంలోని వివిధ సంఘాలకు సంబంధించిన నాయకులు పెద్దసంఖ్యలో రాజేందర్ ప్రసాద్ అంతక్రియల్లో పాల్గొని నివాళ్లర్పించారు. వారితోపాటు వివిధ పార్టీల నాయకులు అక్రమ్, శ్రీకాంత్‌రెడ్డి, అశోక్ షేరి, అశోక్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆపత్కాలంలో అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామానికి చెందిన వి.శివయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్నారు. మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రూ.3 లక్షల ఎల్‌ఓసి పత్రాన్ని శివయ్య కుటుంబ సభ్యులకు అందచేశారు.

వారం రోజులుగా నిలిచిన నీటి సరఫరా..

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల పరిధిలోని ఇబ్రహీంపూర్, మూర్తుజాపూర్, రాఘవపూర్, మెటల్ కుంట, ముంగితో పాటు మరికొన్ని గ్రామాల్లో వారం రోజులు గా మిషన్ భగీరథ నీరు సరఫరా ఆగిపోయింది. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి దాహార్తిని తీర్చుకోవాల్సి వస్తోందని వాపోతు న్నారు. ఇంత జరుగుతున్నా మిషన్ భగీరథ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు 8 నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో.. వారు చేస్తున్న సమ్మె 11 రోజులకు చేరుకున్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. కార్మికుల సమస్యతో పాటు ప్రజల దాహార్తిని తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.



గిరిధర్‌రెడ్డి చొరవతో రోడ్లకు మరమ్మతులు

నవతెలంగాణ-జహీరాబాద్

గుంతల పడిన రోడ్డుకు సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం మరమ్మతులు చేయించారు. మండలంలోని అల్గోల్ వెళ్ళే రహదారి గుంతలుపడడంతో వారం రోజుల క్రిత గ్రామస్తులు ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న గిరిధర్‌రెడ్డి ఘనటా స్థలానికి వెళ్లి.. వెంటనే ఆ రోడ్డుకు మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శనివారం రోజున దగ్గరుండి సదరు రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయించారు. మాట నిలబెట్టుకున్న గిరిధర్‌రెడ్డికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఐడీసీ మాజీ చైరెన్ మహ్మద్ తన్వీర్, మాజీ మున్సిపల్ చైర్మెన్ మంకాల్ సుభాష్, జహీరాబాద్ మండలాధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్పీఆర్డీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సంగారెడ్డి

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్పీఆర్డీ) సంగారెడ్డి జిల్లా 3వ మహాసభలో ఆ సంఘం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం జరిగిన మహాసభలో 39 మందితో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లాలో వికలాంగులు ఎదురుకుంటున్న 23 సమస్యలపై తీర్మాణాలు ఏకగ్రీవంగా అమోదించారు. కమిటీ జిల్లా నూతన గౌరవ అధ్యక్షులుగా ఏ.మాణిక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా టి.మల్లేశం, అధ్యక్షులుగా యం. బస్వారాజు, ఉపాధ్యక్షులుగా గోపాల్, మన్నే పోచయ్య, సుభాష్, జయలక్ష్మి, బాలయ్య,శోభమ్మా కార్యదర్శిగా కొనింటి నర్సిములు, సహాయ కార్యదర్శులుగా సాయమ్మ, అశ్వక్, లలిత, రాంచందర్, ప్రకాష్ రావు, కుమ్మరి నర్సిములు, మనోజ్ కుమార్, కోశాధికారిగా బుక్క ఇస్మాయిల్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.




యూజీడీ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో రూ.50 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులకు మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్‌రెడ్డి, 13వ వార్డు కౌన్సిలర్ వేణుపాల్‌రెడ్డితో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మంగతాయారు, ఏఈ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-మునిపల్లి

రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా మునిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మంతూరి సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మెన్‌గా రాయికోడ్‌కు చెందిన వినయ్‌కుమార్‌లు నియమితులయ్యారు. కమిటీ సభ్యులుగా మన్నూరు అనుసూజ, ఏడాకుపల్లి మహిపాల్, ఎరుకల చంద్రమ్మ, షేక్ గోరమియా, గాజుల ఫణిరాజ్, గొల్ల మహేష్, మహ్మద్ ఖయ్యూం, బెత్తపు అమరేశ్వర్, రాయిపల్లి క్రిష్ణ, మహ్మద్ ఖదీర్ మియాలు నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలక వర్గానికి పలువురు నాయకులు, రైతు సంఘాల నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

రెండు బైక్‌లు ఢీ.. యుకుకుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొట్టుకున్న ఘటనలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన న్యాల్‌కల్ గ్రామ శివారులో ఆదివారం జరిగింది.హద్నూర్ ఎస్సై రామునాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. కటికే ఇస్మాయిల్ అనే వ్యక్తి ఇబ్రహీంపూర్ నుంచి తన బైకుపై న్యాల్‌కల్‌కు వస్తున్నాడు. న్యాల్‌కల్ గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొట్టింది. దాంతో అతడికి తీవ్ర గాయాలు కాగా.. బీదర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు ఎస్సై రాము నాయుడు తెలిపారు.

రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-మునిపల్లి

జాతీయ రహదారి దాటుతున్న ఓ వ్యక్తిని బైక్ ఢీకొట్టడంతో.. తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన బుదేరా చౌరస్తాలో ఆదివారం జరిగింది. ఏఎస్ఐ ఏసయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బుదేరా గ్రామానికి చెందిన జోగిపేట ఈశ్వరయ్య (65) కల్లు దుకాణం నడిపేవాడు. అయితే ఆదివారం రోజున ఖాళీ సీసాలను తీసుకెళ్లేందుకు ఎన్‌హెచ్ 65 జాతీయ రహదారి దాటుతుండగా.. సదాశివపేట నుంచి కంకోల్ వైపు వెళ్తున్న ఓ బైక్ అతను అజాగ్రత్తగా ఈశ్వరయ్యను ఢీకొట్టాడు. దాంతో ఆయనకు బలమైన గాయాలు కావడంతో సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. మృతుని భార్య సంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ తెలిపారు.

పత్తిపై దోమకాటు



- రోజుల తరబడి నీటి నిల్వతో పత్తి చేన్లో పెరిగిన దోమల ఉధృతి
- ఆకురసం పీలుస్తుండడంతో రంగు మారుతున్న పంట
- లబోదిబోమంటున్న రైతులు



పత్తి పంట సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మొన్నటి వరకు రోజుల తరబడి వర్షాలు పడడంతో పత్తి చేన్లల్లో నీరు నిలిచింది. దాంతో చాలా వరకు పంటలన్నీ ఎర్రబడ్డాయి. అయితే ప్రస్తుతం వర్షాలు తగ్గినప్పటికీ.. దోమ ఉధృతి పెరగింది. దాంతో రసం పీల్చుతున్న దోమల వల్ల పంట మొత్తం నాశనం అవుతున్నదని రైతులు ఆందోళన చెందుతున్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టామని.. కనీసం అవి కూడా వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో చెరకు పరిశ్రమ మూతపడి క్రషింగ్ చేస్తుందో లేదో అనే అనుమానంతో రైతులు ప్రత్యామ్నాయ పంటగా పత్తి వైపు మొగ్గు చూపారు. దాంతో నియోజకవర్గంలోని ఝరాసంగం, కోహిర్, న్యాల్కల్ మండలాల్లో 90 శాతం రైతులు పత్తి పంట వేశారు. జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో 50 శాతం మంది రైతులు పత్తి పంట సాగు చేసినట్టు వ్యవసాయ శాఖ అధికారుల నివేదికల ద్వారా తెలుస్తోంది. వాణిజ్య పంటైన పత్తి వర్షాధారితంగా అలాగే నీటి సాగుతో కూడా పండి స్తుంటారు. అయితే అతివృష్టి కారణంగా వ్యవసాయ పొలా ల్లో నీళ్లు నిలవడంతో చేతికి వచ్చిన పంట పలు రోగాల బారిన పడుతున్నదని అన్నదాతలు ఆందోళన చెందుతు న్నారు. ప్రస్తుతం పత్తిలో కాయలు గట్టిపడే దశ ఉన్నది. నీటి నిల్వ వల్ల మొకలు వాడిపోవడం, తెగుళ్లు సోకడం జరు గుతున్నది. అలాగే వర్షాల అనంతరం ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటంతో రసం పీల్చే పురుగులైన పచ్చ దోమ, తెల్ల దోమ, పిండినల్లి, పేను బంక, తామర పురుగుల ఉధృతి పెరి గింది. దాంతో పంట పై తీవ్ర ప్రభావం పడుతున్నది. ఇవి తల్లి పిల్ల పురుగులు ఆకుల అడుగు భాగాన ఉండి లేత కాండాలు, ఆకుల నుంచి రసం పీల్చడంతో ఆకులు ముడు చుకొని పచ్చగా లేదా ఇనుము రంగుకు మారి మెరుస్తుం టాయి. అలాగే తామర పురుగులు తలమాడు అనే తెగుళ్లను వ్యాపింప చేయడంతో పువ్వులు, గూడు రాలిపోవడం జరుగుతుంది. దాంతో పంట దిగుబడి చాలా వరకు తగ్గే అవకాశం ఉన్నది.

అప్రమత్తత ముఖ్యం : డీడీఎస్ శాస్త్రవేత్త స్నేహలత

రకరకాల వైరస్‌లతో పత్తికి సోకుతున్న వ్యాధులను నివారించేందుకు అప్రమత్తత చాలా ముఖ్యమని డీడీఎస్ శాస్త్రవేత్త స్నేహలత అన్నారు. వాటి నివారణకు నీలి రంగు, పచ్చ రంగు, తెల్ల రంగు జిగురాకు అట్టలు ఎకరానికి 12 చొప్పున అక్కడక్కడ అమర్చుకోవాలని.. తద్వారా ఈ పురుగుల ఉనికిని తెలుసుకోవడమే కాకుండా కొంతవరకు అరికట్టవచ్చు అన్నారు. వేపనూనె 1500 పీపీఎం 1 లీటరు ఎకరానికి పిచికారి చేసుకోవాలన్నారు.. బెవేరియా బ్యాసియాన అనే సూక్ష్మ్ 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవచ్చు అన్నారు. వీటి ఉధృతి ఎక్కువగా ఉంటే.. 40 గ్రాముల ఎసిటామిప్రిడ్ లేదా 50 గ్రాముల ఇమిడా క్లోప్రిడ్ ం పిప్రోనిల్ అనే మందులను ఎకరానికి మార్చి మార్చి పిచికారి చేసుకున్నట్లయితే పురుగుల సంఖ్యను తగ్గించుకోవచ్చు అని తెలిపారు. వర్షాల అనంతరం అధిక తేమ వల్ల పత్తి కాయ కుళ్ళుపోయే అవకాశం ఉంది. కాయ పైన పురుగులు చేసిన సన్నటి రంధ్రాల నుండి సిలింద్రాలు లోపలికి ప్రవేశించి కాయ లోపల కూడా కుళ్లింపచేస్తుస్తాయి. ఇలాంటి సమయంలో నత్రజని ఎరువులు మోతాదుకు మించి వాడొద్దన్నారు. ఒకవేళ కాయ కుళ్ళను పై భాగంలో గమనిస్తే.. 200 మి.లీ ప్రోపికొనజోల్ లేదా 200 మి.లీ అజాక్సిస్ట్రోబిన్ ం డైఫెన్ కొనజోల్ మందులు ఎకరానికి మార్చి మార్చి పిచికారి చేసుకోవాలన్నారు. కాయకుళ్ల కాయ లోపల గమనిస్తే 10 లీటర్ల నీటిలో 1 గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ లేదా పోషమైసిన్ లేదా ప్లాంట మైసిన్ మరియు 30 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందుతో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు.



పత్తి రైతులు జాగ్రత్తగా ఉండాలి : ఏడిఏ బిక్షపతి..

నియోజకవర్గం పరిధిలో పత్తిపంట పెద్ద మొత్తంలో దెబ్బతిన్నదని ఏడీఏ బిక్షపతి అన్నారు. ప్రస్తుతం ఉన్న పంటలకు వివిధ రకాల వైరస్లు సోకడంతో దిగుబడి తగ్గే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి ఏఈవోలు పంట పొలాలను పరిశీలించి పంటలను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు తెలియజేస్తున్నామన్నారు.

క్రీడాభివృద్ధికి అందరూ కృషి చేయాలి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- ఘనంగా ముగిసిన ఎస్‌జిఎఫ్ జిల్లా క్రీడోత్సవాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ కేంద్రంగా గతవారం రోజులుగా నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి క్రీడోత్సవాలు శనివారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. అనంతరం విజేతలకు పటాన్‌చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లాస్థాయి క్రీడోత్సవాలకు పటాన్‌చెరు వేదిక చేసుకోవడం సంతోషకరమన్నారు. నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామన్నారు. ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి అమూల్యమ్మ మాట్లాడుతూ.. కోకో, వాలీబాల్, కబడ్డీ అంశాల్లో అండర్ 17, అండర్ 14 విభాగాల్లో క్రీడలు నిర్వహించామన్నారు. జిల్లాస్థాయిలో విజయం సాధించిన జట్లను రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గౌసుద్దీన్, వ్యాయామ ఉపాధ్యాయులు షర్ఫుద్దీన్, ఆసిఫ్, కిష్టయ్య, రామరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి భేల్ యాజమాన్యంతో చర్చిస్తా

నవతెలంగాణ-రామచంద్రాపురం



భేల్ యాజమాన్యంతో నెలకొన్న సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం తెల్లాపూర్ మున్సిపాల్టీ విద్యుత్‌నగర్‌లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఇటీవల భేల్ యాజమాన్యం విద్యుత్ నగర్ నుంచి రామచంద్రాపురం వెళ్ళే రహదారి మరియు డ్రయినేజీ లైన్ మూసి వేశారని కానీవాసులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీవాసుల సమస్యలను త్వరలో భేల్ పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి పరిష్కరిస్తానని తెలిపారు. అలాగే విద్యుత్‌నగర్ నుంచి ఓల్డ్ ఎంఐజి సిఐఎస్ఎఫ్ క్వార్టర్స్ వరకు రోడ్డు కూడా గతుకుల మయమై.. ప్రమాదాలు జరుగుతున్నాయని.. దానికి మరమ్మతులు చేయాలని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ రాములుగౌడ్, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు పావని, లచ్చిరాం నాయక్, బాబ్జి, శంషాబాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బాగ్దాద్ యాత్రకు వెళ్తున్న వారికి సన్మానం



నవతెలంగాణ-జహీరాబాద్

ఇరాక్‌లోని పవిత్ర బాగ్దాద్ యాత్రలకు వెళ్తున్న సయ్యద్ ఫర్హాన్ ఖాద్రీ, బగ్దాదీ ఖానోదాహ్, బర్గా హజ్రత్, సయ్యద్ షా, అబ్దుల్ అజీజ్ ఖాద్రీ, సయ్యద్ ఫర్హాన్ ఖాద్రీ బాగ్దాదీని సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్‌లు ఆదివారం శాలేవా కప్పి ఘనంగా సన్మానించారు. వారి తరపున షేక్ అబ్దుల్ ఖాదిర్ జిలానీ, దర్బార్ గౌస్ ఆజం దస్తగీర్ ప్రత్యేక బాగ్దాద్ షరీఫ్, నజాఫ్ అష్రఫ్, కర్బలా, ముల్లా, కుఫా నగరంలోని పవిత్ర స్థలాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థన నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంకాల్ సుభాష్, ముహమ్మద్ అథర్ ఘోరీ శ్రీకాంత్, రెడ్డి, రాంలు నేతా, ముహమ్మద్ ఇమామ్ పటేల్ షేఖాపూర్, ముహమ్మద్ మొహ్సిన్ కో హీర్, నాగ్ రెడ్డి, ముహమ్మద్ జహీర్ అరబి, డా. నసీర్ మహ్మద్ అక్రమ్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖ లు పాల్గొన్నారు.

కరెంటు షాక్‌తో రైతు మృతి

నవతెలంగాణ-జహీరాబాద్



బోరు మోటార్ ఆన్ చేస్తుండగా ఒక్కసారిగా కరెంట్ షాక్ కొట్టి ఓ రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన శేఖపూర్ తాండాలో ఆదివారం ఉదయం జరిగింది. జహీరాబాద్‌రూరల్ ఎస్ఐ ప్రసాద్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. శేఖపూర్ తాండాకు చెందిన విశాల్(40) అనే రైతు పొలానికి నీళ్లు పెట్టడానికి మోటార్ స్టార్టర్‌ను ఆన్ చేయగా.. ఒక్కసారిగా కరెంట్ షాక్ కొట్టింది. దాంతో అతడు అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతని భార్యఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

విశాల్ కుటుంబాన్ని ఆదుకోవాలి : ఎమ్మెల్యే

కరెంట్ షాక్‌తో మృతి చెందిన విశాల్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో మృతదేహాన్ని పరిశీలించి.. అతని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.ఎమ్మెల్యేతోపాటు పార్టీ జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, తాజా మాజీ సర్పంచ్ చిన్న రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే విద్యార్థులు ఎక్కడైనా రాణిస్తారు

నవతెలంగాణ-జహీరాబాద్



కష్టపడి చదువుకునే విద్యార్థులు ఏ రంగంలోనైనా రాణించగలుగుతారని పట్టణ సీఐ శివలింగం అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని హీరా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డేను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సీఐ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శికరాలకు అధిరోహించాలని సూచించారు. క్రమశిక్షణతో ఉంటే భవిష్యత్తు బాగుంటుందని వివరించారు. ఒకేషనల్ క్లాసుల్లో చదివిన విద్యార్థులకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు ఆయా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జుబేర్ ఇస్మాయిల్, డాక్టర్ సరీన్ జాన్, డాక్టర్ ఆరాధన్ రెడ్డి, హీరా ఇమామ్, జమీలుద్దీన్, అక్బర్ హుస్సేన్, బర్కత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

భవానిమాత సేవలాల్ మహారాజ్ బోగ్ బండార్

నవతెలంగాణ-జోగిపేట



ఆందోల్ మండలం కిచ్చనపల్లి గ్రామంలో జగదాంబ భవాని మాత సేవాలాల్ మహారాజ్ ఆలయ స్థలం వద్ద టేక్మాల్, అల్లాదుర్గం, చౌటకూర్, కంగ్టి, కంది మండలాల దీక్ష మహారాజ్‌ల ఆధ్వర్యంలో బోగ్ బండార్ పూజా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేఖర్ మహారాజ్ హాజరై.. బోగ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మెన్ రామచందర్ నాయక్, మాజీ సర్పంచ్ శివరాం, మోతిలాల్, వసంత్ పూజారి, సజ్జ్య నాయక్, లాల్య పూజారి,సంగ్య పూజారి, గోవింద్ నాయక్ పూజారి, హనుమంతు నాయక్ హనుమంతు నాయక్, గ్రామస్తులు మొగులయ్యలు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాల సందర్శనతో చాలా నేర్చుకోవచ్చు



నవతెలంగాణ-సంగారెడ్డి

పర్యాటక ప్రాంతాల సందర్శనలో చాలా నేర్చుకోవచ్చని.. జీవితాన్ని కూడా అభివృద్ధి చేసుకోవచ్చని ఒరిస్సా టూర్ ఆర్గనైజర్, జోన్ చైర్మెన్ లయన్ మంగళపర్తి వెంకటేశం అన్నారు. పర్యాటకం-శాంతి నినాదంతో ఈ సంవత్సరం 2024 ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని మూడవరోజు పూరి, చిలికా సరసుల్లో టూరిజం డేను జరిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అమీన్‌పూర్ క్లబ్‌ల ట్విన్నింగ్ ప్రోగ్రాంలో భాగంగా నాలుగురోజులు ఒరిస్సా రాష్ట్రంలో భువనేశ్వర్, గిరిజా దేవిశక్తి పీఠం (జాజిపూర్), పూరి, కోణార్క్, చిలుక ఉప్పునీటి సరసుల్లో అంతర్జాతీయ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి క్లబ్ కోశాధికారి లయన్ కృష్ణ, సభ్యులు యం.స్వరూపరాణి, యస్. శోభ లు,అమీన్ పూర్ క్లబ్ అధ్యక్షులు లయన్ బి.కృష్ణాగౌడ్, కార్యదర్శి కే.నాగరాజు, కోశాధికారి కే.సిద్ధిరాములు జి. యం. టి.చైర్మెన్ పి.సురేందర్, సభ్యులు పి. ఆంజనేయులు, పి.నాగభూషణం, జి.లింగం, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిమ్నాపూర్ చౌరస్తాలో వాహన తనిఖీ..



నవతెలంగాణ-రాయికోడ్

మండల పరిధిలోని చిమ్నాపూర్ చౌరస్తాలో సీఐ హనుమంతు, ఎస్ఐ నారాయణ డాగ్ స్క్వాడ్‌తో ఆదివారం వాహన తనికీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాహనాల్లో గంజాయి, గుట్కా తరలిస్తే చెటపంమైన చర్యలు తీసుకుంటా మన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు.

గీతం విద్యార్థిని ఆత్మహత్యపై న్యాయ విచారణ జరిపించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



గీతం యూనివర్సిటీ హాస్టల్‌లో ఓ విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటనపై న్యాయవిచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. రుద్రారంలోని గీతం యూనివర్సిటీలో ఏపీకి చెందిన వర్ష(19) బీటెక్ సీఎస్ఈ రెండో సంవత్సరం చదువుతున్నదన్నారు. అయితే ఆమె హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేకున్నదని.. ఈ ఘటనపై అధికారులు తక్షణమే స్పందించి గీతం యూనివర్సిటీ హాస్టల్ పైన విచారణ జరిపించాలన్నారు. అమ్మాయి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజేష్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ వాణి, నాయకులు, హరీష్, అర్జున్ శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.



అధ్వానంగా అక్వంచగూడ రోడ్డు

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం-హత్నూర మండల శివారులోని అక్వంచగూడ గ్రామ ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. జిన్నారం, వడ్డేపల్లి, సంగారెడ్డి, నర్సాపూర్ ప్రధాన రహదారికి అత్యంత చేరువలో ఉన్నప్పటికీ.. రోడ్డు మొత్తం గుంతల మయంగా కావడంతో రాకపో కలకు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖాధికారులు వెంటనే స్పం దించి మరమ్మతులు చేపట్టాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT SANGAREDDY
S.O.P. NO.11 OF 2024

Between:
Chakali Durgaiah & others. . Petittioners
AND
The Andra Pradesh Grameena Bank, Patancheru, Branch & another. .Respondents

NOTICE

To,
What so ever it may concerned. .Respondent No. 2

Please take notice that the Petitioners have filed the Petition under section 372 of the Indian succession Act against the Respondents before the Hon ble Senior Civil Court at Sangareddy the Hon ble SENIOR CIVIL Judge order for the appearance of Respondent No. 2 in the above case. Hence the Hon'ble Senior Civil Judge order for publication of your appearance on 14-10-2024, other wise the court will decide the matter on merits.

//BY ORDER OF THE COURT//
(V. RAM REDDY)
Advocate,
Sangareddy
Cell : 9704352514

IN THE COURT OF HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, SANGA REDDY DISTRICT, AT SANGAREDDY.
S.O.P. No. 12 OF 2024

BETWEEN
1. Pinjarla Aruna W/o.lateP.Srinivas Rao Aged about 42 years, Occ:Housewife,
2. Pinjarla Priyanka @Begary Priyanka D/o.late P.Srinivas Rao, W/o.Begaru Vishnu, aged 24 years,Occ: housewife,
3. Pinjarla Nandini @ Ghanpur Nandini D/o.Late P.Srinivas Rao W/o.Ghanpur Mahesh Babu, Aged about 20 years, Petitioners 1 to 3 are R/o.H.No. 15-52, Indira Nagar, Komarambheem Colony, Tellapur, Sangareddy District, Telangana State Pin: 502032.
... Petitioners

AND
1. The University of Hyderabad, Represented by its Registrar, P.O.Central University, Prof. C.R. Rao Road, Gachibowli, Hyderabad.
2. P. Jyothi Laxmi W/o.Late P. Srinivas Rao Aged about 49 years, Occ: house wife,
3. P. Sairam S/o.lateP. Srinivas Rao, Aged about 32 years, occ: nil,
4. P. Swetha W/o. G.Sandeep, D/o.Late P.Srinivas Rao, Aged about 28 years, Occ: Housewife,
5. P. Preethi D/o. P. Srinivas Rao, Aged about 24 years, Occ: nil, Respondents 2 to 5 are R/o. H.No.15-4-303, Near Old Bus Depot, Gowliguda, Hyderabad – 500 012.
6.To all concerned ...Respondents

NOTICE/SUMMON

Please take the Notice that, the above named Petitioners have filed a S.O.P. No.12 of 2024 in the above Hon'ble Court seeking to grant Succession Certificate in favour of petitioners 2 & 3 as legitimate children of deceased Late P. Srinivas Rao, who expired on 26.12.2023, to receive equal share in the Death-cum-Retirement Gratuity, Cash equivalent Leave Salary, Group Insurance Scheme, Employees Benevolent Fund Scheme along with the Respondent Nos. 2 to 5 from the office of the 1st Respondent.
The Hon'ble Senior Civil Judge, at Sangareddy was pleased to order summon to you i.e., the Respondent No.6To the All Concerned through publication of Notice/Summon in a Telugu Daily Newspaper and the said S.O.P. No.12 of 2024 is posted on 28.10.2024 for your Appearance before the Hon'ble Court at 10-30 AM, either in person or through an Advocate if you have any objections, failing which the Hon'ble Court will hear and decide the case on merits in your absence.

//By order of the Court//
Sd/-
P. Durga Prasad, M.A. LL.B., Venkata Kumar Reddy M.M. P. Raju, D.V. Rao, Advocates Counsel for the petitioners
H.No.15-11/56, Ground floor Viswakarma Bhavan, Road No35, Sudarshannagar Colony, Serilingampally, Hyd. Ph:9000333118.

దళితులపై దాడులను అరికట్టాలి



- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ

నవతెలంగాణ-నిజాంపేట

దళితులపై దాడులను అరికట్టాలని మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కల్లూరి సంజీవ అన్నారు. దళిత సంఘాల నాయకులు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని సన్మానించారు. మెదక్ జిల్లాలో జరుగుతున్న దళితులపై దాడులు భూ సమస్యలపై మెమోరండం ఇచ్చారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటికీ దళితులను దేవాలయాల్లోకి రానివ్వడం లేదని అందుకే దళితులు క్రిస్టియన్‌గా మారుతున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వెంటనే స్పందించి ఎక్కడైతే దళితులపై దాడులు జరుగుతాయో అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆనంద్ కుమార్ నర్సాపూర్ మండల అధ్యక్షులు గోవు యాదగిరి కౌడిపల్లి మండల అధ్యక్షుడు కుమార్, నర్సాపూర్ బహుజన పార్టీ ఇంచార్జి శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద బ్యూటిఫికేషన్, రినోవేషన్ పనులు



నవతెలంగాణ-తూప్రాన్

పురపాలక సంఘ పరిధిలో గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్ దగ్గర బ్యూటిఫికేషన్, రినోవేషన్ పెయింటింగ్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజు ఆదివారం పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు, వార్డు ఆఫీసర్ మన్నే భాస్కర్, జవాన్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

వృద్ధులకు ఘన సన్మానం



నవతెలంగాణ-తూప్రాన్

వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రంలోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో వయో వృద్ధులకు చర్చి పాస్టర్ పి. వసంత్ కుమార్, సంఘ సభ్యులు ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులను సన్మానించేవారు, దేవుడిని సన్మానించినట్లేనని కుమారులు, కుమార్తెలు తల్లిదండ్రులకు విధేయులుగా ఉంటూ సదాకాలం వారి ఆజ్ఞలను శిరసావహిస్తూ వృద్ధాప్యంలో వారికి వెన్నుదన్నుగా నిలిచి వారి ఆశీర్వాదా లు పొందాలన్నారు. ఈ సమావేశంలో అమ్మ వీణ కుమారి, ఉమెన్ సెక్రటరీ కిరణ్మయి, కమిటీ ఆఫీసర్ బెన్నీ, సంఘ సభ్యుడు సంతోష్ కుమార్, దేవయ్య, ప్రవీణ్ కుమార్, సాయికుమార్, రెబ్కా, చిన్నారులు పాల్గొని విజయవంతం చేశారు.

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలపై పర్యవేక్షణ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు జగన్



నవతెలంగాణ-కౌల్చారం

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలపై మండల విద్యాధికారి పర్యవేక్షణ చేయాలని ఎస్ఎఫ్ ఐ జిల్లా బాధ్యులు జగన్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా మెదక్ జిల్లా వ్యాప్తంగా ముగ్గురు ఎంఈఓలు అదనపు బాధ్యతలు నిర్వహించడంతో పాఠశాలల పర్యవేక్షణ కొరవడిందన్నారు. ఇటీవల ప్రభుత్వం అన్ని మండలాలకు ఎంఈఓలను నియమించిన విషయం తెలిసిందే. ఇప్పటికైనా ఎంఈఓలు ప్రతి పాఠశాలను పర్యవేక్షించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యవేక్షణ కొరవడటంతో ఉపాధ్యాయ సిబ్బంది సమయపాలన పటించడం లేదని ఆరోపించారు. అలాగే అనుమతులు లేని పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

జోరుగా బీజేపీ సభ్యత్వ నమోదు



నవతెలంగాణ-నిజాంపేట

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి ఆధ్వర్యంలో మండలం బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు మురళిధర్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మెదక్ జిల్లా సభ్యత్వ ప్రముక్ రాగి రాములు మెదక్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్ , మండల సభ్యత్వ ప్రముక్ నక్క స్వామి బూత్ అధ్యక్షులు భాజ అంజయ్య దుర్గొళ్ల మహేష్, ప్రవీణ్, అభిషేక్, దుర్గేష్, నరేష్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా కార్యదర్శిగా ఎ.బాలకృష్ణ



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేటలో పీఆర్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశము ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అధ్వర్యంలో 2024 -26 రెండేళ్ల జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మర్కుక్ మండలంలోని ప్రాథమికోన్నత అంగడి కిష్టాపూర్ పాఠశాలలో ప్రదానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఏడెల్లి బాలకృష్ణను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోకున్నారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండలాధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్‌లు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాఠశాలలో విద్యా విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల సాధన కొరకు కృషి చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల అధ్యక్షులు, రేబల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కుమార్, రాష్ట్ర బాధ్యులు నర్సింలు, షాబుద్దీన్, కూచి రెడ్డి, రజిత ,వెంకటేశ్వర రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు రమణారావు గణేష్ మండల కార్యవర్గ సభ్యులు శ్రీను, కృష్ణ సంధ్యారాణి ,తదితరులున్నారు.

హవేలీ ఘనాపూర్ భవాని వైన్స్‌లో అర్ధరాత్రి దొంగల బీభత్సం

- రూ.రెండు లక్షల 15 వేల నష్టం యజమాని ఫిర్యాదు



నవతెలంగాణ-హవెలిఘనపూర్

మండల కేంద్రంలోని భవాని వైన్స్‌లో అర్ధరాత్రి దొంగలు దుకాణ తాళం పగలగొట్టి లోపలికి చొరబడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. హవేలి ఘనపూర్ పోలీసులు తెలిపిన వివరాలు భవాని వైన్స్‌లో ఆదివారం ఉదయం నిర్వాహకులు వైన్స్ షాపును ఓపెన్ చేద్దామని రాగా దుకాణం షట్టర్‌ను పగలగొట్టి ఉంది. గమనించిన దుకాణ నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి ఏఎస్ఐ రాజు చేరుకుని ఆధారాలను సేకరించారు. ఈ ఘటనలో రూ.1,95,200 నగదు, మద్యం సీసాలను దుండగులు తీసుకెళ్లారని, మొత్తం రూ. 2.15 లక్షల నష్టం జరిగిందని, సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని యజమాని తెలిపారు. యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రాజు తెలిపారు.

వే సైడ్ రైతు మార్కెట్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

- జిఎంఆర్ వరలక్ష్మి, రక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ



నవతెలంగాణ-తూప్రాన్

పురపాలక పరిధిలో టోల్ ప్లాజా వద్ద గల వే సైడ్ రైతు మార్కెట్ ఆవరణలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, రక్ష సిబ్బంది ఆధ్వర్యంలో తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద పరిసరాల్ని శుభ్రం చేశారు.అనంతరం నేషనల్ హైవే వెంబడి గల చీరు వ్యాపారులకు స్వచ్ఛత మీద అవగాహన కల్పించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రక్ష ఎ.ఎస్.వో చరణ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ రహదారుల సంస్థ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాలలో, పాఠశాల, కళాశాలలో, టోల్ ప్లాజా, రహదారుల వెంబడి స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమము స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత నినాదంతో పరిశుభ్రత అవగాహనను పెంపొందించడం, పరిశుభ్రతను కాపాడుకునేలా సమాజాన్ని ప్రోత్సహించడం, వ్యర్థాలను బాధ్యతాయుతంగా పారవేయడంపై దృష్టి సారిస్తుందని, ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే మన ఆరోగ్యంగా ఉంటామని,అలాగే ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. స్వచ్ఛతా పాటించినప్పుడే భారతదేశం పరిశుభ్రంగా తయారు అవుతుందన్నారు. స్వచ్ఛతా హి సేవా స్ఫూర్తిని అందరూ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, రక్షా ఎ.ఎస్.వో చరణ్ కుమార్, సిబ్బంది రామకృష్ణ, శ్రీనివాస్, అనిల్ కుమార్, ఈశ్వర్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంకల్పంతోనే ఉన్నత స్థానం

- ఉద్యోగాలకు ఎంపికైన నంగునూరు విద్యార్థులు





నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు వారు. తమను చదివించేందుకు తల్లిదండ్రులు పడుతున్న శ్రమను గుర్తు చేసుకుంటూ చదువును ఇష్టంగా మార్చుకున్నారు. సంకల్పం ఉంటే ఉన్నత స్థానం కల్గుతుందని నిరూపించారు. కష్టాలకు ఎదురీది చదువుకుని మొదటి ప్రయత్నంలోనే గెజిటెడ్ ఉద్యోగాలను సొంతం చేసుకుని పలువురి ప్రశంశలు అందుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన బట్టు రేణుక, బట్టు శృశాంత్, నంగునూరుకు చెందిన చిప్ప రవళి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలో ప్రతిభను కనబర్చి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా ఎంపికయ్యారు. రేణుక, శృశాంత్‌లు రాష్ట్ర నీటి పారుదల శాఖలో విధులు నిర్వర్తించ నుండగా, రవళి మిషన్ భగీరథలో విధులు నిర్వర్తించనున్నారు.

కష్టాలకు ఎదురీది... ఉన్నత చదువులు చదివి...

నిరుపేద కుటుంబంలో పుట్టిన బట్టు రేణుక మూడేళ్ల వయసులో తండ్రి అయిలయ్య చనిపోయాడు. తల్లి రాజవ్వ వ్యవసాయ కూలీగా, బీడీలు చుడుతూ కూతురును పోషించింది. మగ్దుంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకుంది. పదో తరగతిలో 555 మార్కులు సాధించి మండల ప్రథమ ర్యాంకు సాధించారు. బాసరలోని ఐఐఐటీలో పీయూసీ(ఇంటర్), బీటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) పూర్తి చేసింది. ఉస్మానియా యూనివర్శిటీలో ఎం.ఈ చదివిన రేణుక ప్రస్తుతం ఐఐటీ(హైదరాబాదు)లో పీహెచ్‌డీ చేస్తున్నారు. ఓ వైపు ఉన్నత చదువులు చదువుతూనే టీజీపీఎస్సీ నిర్వహించిన పరీక్షకు హాజరయ్యింది. బట్టు రేణుక రాష్ట్రంలో మహిళ కేటగిరీలో 4వ ర్యాంకు సాధించి సత్తా చాటారు. దీంతో నీటి పారుదల శాఖలో ఏఈఈగా ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని జలసౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నీటిపారుదల ఉన్నతాధికారుల చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. నంగునూరు మండలం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పోస్టింగ్ పొందారు. కష్టాల్లో పుట్టి, కన్నీళ్లతో పెరిగి సర్కారీ కొలువు సాధించిన రేణుకను గ్రామస్థులు, బంధువులు అభినందించారు. ఏఈఈగా తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని, ప్రాజెక్టుల ద్వారా నీళ్లను చివరి పంట పొలాల వరకు అందించేందుకు ప్రయత్నిస్తానని బట్టు రేణుక విశ్వాసం వ్యక్తం చేశారు

అక్కల స్ఫూర్తి తో ఉన్నత ఉద్యోగానికి

మగ్దుంపూర్ గ్రామానికి చెందిన బట్టు రాజు, ఉపేంద్రమ్మ దంపతులు గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూనే, రాజు వ్యవసాయ పనులు లేని సమయంలో ఇంటి నిర్మాణ పనుల్లో మేస్త్రిగా పనిచేస్తూ తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో చదివిన రాజు పెద్ద కూతురు రమ్య నాలుగేళ్ళ కిందట టీఎస్పీఎస్సీ నిర్వహించిన పరీక్షలో ప్రతిభను చాటి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎంపికై నీటిపారుదల శాఖలో పనిచేస్తున్నది. రెండో కూతురు అలేఖ్య బీటెక్ పూర్తి చేసి సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా పని చేస్తోంది. కొడుకు శృశాంత్ టీజీపీఎస్సీ ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎంపికై జలసౌధలో ఆ శాఖ ఉన్నతాధికారుల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నాడు. శృశాంత్ తన అక్కల స్ఫూర్తితో, తల్లిదండ్రుల శ్రమను గుర్తు చేసుకుంటూ చదువుకునే వాడు. మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో చదివిన శృశాంత్ ఎస్ఎస్‌సీలో 9.3 జీపీఏ సాధించాడు. ఇంటర్మీడియేట్ లో 959 మార్కులు సాధించాడు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న సంగారెడ్డి జిల్లా కందిలోని వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో బీ టెక్(అగ్రికల్చరల్ ఇంజనీరింగ్) చదివి 2019 ఉత్తీర్ణులు అయ్యారు. బ్యాంకింగ్ పరీక్షలు రాసి కర్ణాటక బ్యాంకులో క్లర్కుగా ఎంపికయ్యారు. ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ బ్రాంచీలో పని చేస్తూ టీజీపీఎస్సీ పరీక్షలు రాశాడు. మొదటి ప్రయత్నంలోనే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎంపికయ్యారు. గురువారం హైదరాబాద్ లోని జలసౌదలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. సిద్దిపేట జిల్లాలోని నీటిపారుదల శాఖ గజ్వేల్ సర్కిల్‌లో ఏఈఈ గా విధులు నిర్వర్తించనున్నారు.

తండ్రి శ్రమ...తల్లి కష్టం... గుర్తెరిగి

మండల కేంద్రమైన నంగునూరులోని నిరుపేద కుటుంబానికి చెందిన చిప్ప దత్త్రాద్రి తన చిన్న తనంలో బీడీలు చుడుతూ చదువుకున్నారు. బీడీలు చుడుతూ డిగ్రీ, బీఈడీ చేశారు. పెళ్లి తరువాత తన భార్య భూలక్ష్మితో కలిసి బీడీలు చుట్టి బతికే వారు. కూతురు రవళి పుట్టిన తరువాత జరిగిన డీఎస్సీలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయునిగా పనిచేస్తూనే ఇంటికి వచ్చిన తరువాత ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కేందుకు భార్యతో కలిసి బీడీలు చుట్టేవాడు. తన కూతురు రవళిని ప్రభుత్వ పాఠశాలలో చదివించాడు. నంగునూరు ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్‌సీ చదివిన రవళి తన తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదువుకున్నది. 2011లో నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 552 మార్కులతో ఉత్తీర్ణత సాదించింది. దీంతో బాసర ట్రిపుల్ ఐటీలోలో సీటు వచ్చింది. అక్కడ పీయూసీ(ఇంటర్మీడియేట్), బీటెక్(సివిల్ ఇంజనీరింగ్)చదివింది. 2017లో బీ టెక్ పూర్తి చేసిన రవళి టీజీపీఎస్సీ నిర్వించిన పరీక్షలకు చదివి రాసింది. ఇటీవల విడుదల చేసిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్షా ఫలితాల్లో చక్కటి ప్రతిభ కనబరిచింది. మెరిట్ లిస్టు ప్రకారం రవళి మిషన్ భగీరథలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎంపికయ్యారు. ఈ నెలాఖరు లోగా ఉన్నతాధికారుల నుంచి నియామక పత్రం అందుకోనుంది.

వర్షాలతో దెబ్బతింటున్న జిమ్‌లు

- జిమ్‌లకు పైకప్పు వేస్తే మేలు



నవతెలంగాణ-గజ్వేల్

వర్షాల కారణంగా లక్షలు వెచ్చించి నిర్మించిన జిమ్ కేంద్రాలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. గజ్వేల్ పట్టణంలో ఏడు చోట్ల ఏర్పాటు చేయగా వర్షం కారణంగా దెబ్బతింటున్నాయి. జిమ్ ఏర్పాటు చేసినప్పటికీ వర్షాకాలంలో జిమ్ చేసే పరిస్థితి లేదు. వర్షాలు వస్తే అందులో బురద మట్టి చేరడంతో మహిళలు, యువత, బయట ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ చేస్తున్నారు. జిమ్ ఏర్పాటు చేస్తే పైన రేకుల షెడ్డు చేస్తే కాలాలకు అతీతంగా జిమ్ చేసే వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఓపెన్ జిమ్ చుట్టూ గడ్డి పెరిగిన తొలగిస్తున్నప్పటికీ వర్షం పడితే నీరు నిలుస్తుంది. దీనివల్ల జిమ్ముకొచ్చే వారంతా బయటకు వెళ్ళిపోతున్నారు. ఇదే పరిస్థితి సిద్దిపేట జిల్లాలో అంతట ఉంది. ఓపెన్ జిమ్‌కు పైకప్పులు ఉంటే బాగుంటుందని యువత, మహిళలు భావిస్తున్నారు. వర్షాలు కురిస్తే జిమ్ము వద్ద కింది భాగం టైల్స్ పూర్తిగా దెబ్బతింటున్నాయి. దీంతో వ్యాయామం చేయలేని పరిస్థితి. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్ 6, సిద్దిపేట 12, దుబ్బాక 12, చేర్యాల ఒకటి, హుస్నాబాద్ ఒకటి చొప్పున జిమ్ములు ఏర్పాటు చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో రూ.60 లక్షలకు పైగా నిధులు వెచ్చించి వీటిని ఏర్పాటు చేశారు. పాండవుల చెరువు, ముత్రాజ్పల్లి మహిళా భవనం వద్ద, రాజీవ్ పార్కు, హౌసింగ్ బోర్డ్, సంగుపల్లి, ప్రతాప్ రెడ్డి వెంచర్, ప్రజ్ఞాపూర్‌లో ఏసీపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. చాలా చోట్ల ఫ్లోరింగ్ దెబ్బతిని టైల్స్ దెబ్బతిన్నాయి. అంతేకాకుండా జిమ్ముల చుట్టూ కొన్నిచోట్ల గడ్డి పెరిగితే తొలగించారు. వర్షాకాలం మూలంగా తొలగించిన కొద్ది గడ్డి మళ్లి పెరుగుతుంది. యువత, ప్రజల సౌకర్యార్థం ఆయా మున్సిపాలిటీలో బహిరంగ జిమ్ములను ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల మరమ్మతులు చేసినప్పటికీ వర్షం కారణంగా మళ్ళీ దెబ్బతిన్నాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులు ఉండగా 6 చోట్లనే ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేశారు. వీటిపై రేకుల షెడ్లు వేస్తే అన్ని కాలాల్లో జిమ్ములు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. సిద్దిపేటలో రూ.50 లక్షలు ఖర్చు చేశారు. ఇక్కడ 43 వార్డులు ఉన్నాయి. దుబ్బాకలో రూ.30 లక్షలు ఖర్చుచేసి ఏర్పాటు చేశారు. ఇక్కడ 12 వార్డులు ఉన్నాయి. చేర్యాల పట్టణంలో 12 వార్డులు ఉండగా కేవలం ఐదు చోట్లనే ఏర్పాటు చేశారు. హుస్నాబాద్ లో 20 వార్డులు ఉండగా ఒకచోట మాత్రమే ఏడాది క్రితం ఏర్పాటు చేశారు.

ఆరోగ్య జాగ్రత్త కోసం

ప్రజల ఆరోగ్యం కోసం ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. మహిళలు, యువత ఇతరులు తెల్లవారుజామున నాలుగున్నరకే వాకింగ్ కోసం బయలుదేరి 4 కిలోమీటర్లు లేదా 5 కిలోమీటర్లు కాలినడక నడిచి ఆ తర్వాత జిమ్ లోకి వస్తున్నారు. ఒక గజ్వేల్ పట్టణంలోనే ఒక్కొక్క చోట బ్యాచి ప్రకారం 25 నుంచి 35 మంది వాకింగ్ వెళ్తున్నారు. మహిళలు సైతం అదే స్థాయిలో నిత్యం వ్యాయామం చేస్తున్నారు. అవసరమైన చోట మరిన్ని ఏర్పాటు చేయాలని వాకింగ్ దారులు కోరుతున్నారు. అంతేకాకుండా వర్షాకాలం, వేసవికాలంలో దెబ్బ తినకుండా పైకప్పు రేకుల షెడ్లు వేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడ్డారు.

వానొచ్చే... వ్యాధులు వచ్చే..

- మాత్రలు అంతంతే..





నవతెలంగాణ-గజ్వేల్

వర్షాకాలం ప్రారంభం నుంచి అక్టోబర్ వరకు సీజనల్ వ్యాధుల జోరు ఉంటుంది. వీటికి తోడు వర్షాలు కురిసినప్పుడు నీటి నిలువ ఉంచితే ఆ ప్రాంతంలో వ్యాధులు మరింతగా ఉంటాయి. ముఖ్యంగా గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, చేర్యాల , హుస్నాబాద్ తదితర ప్రాంతాల్లో పాటు పట్టణాలు, గ్రామాల్లో ప్రతి ఏటా డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయి. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోజుకు మూడు నాలుగు డెంగ్యూ కేసులు నమోదైనట్టు అధికారులు చెప్తున్నారు. పరిసర ప్రాంతాల మురికి అపరిశుభ్రత మూలంగా వ్యాధులు వస్తున్నాయని స్వయంగా వైద్య , మున్సిపల్ సిబ్బంది భావిస్తున్నారు. గ్రామాల్లో జ్వరాలతో బాధపడుతున్న ప్రజల కోసం వైద్య ఆరోగ్యశాఖ ఇంటింటి సర్వే చేయబడుతుంది. అప్పటికప్పుడు కావాల్సిన వైద్యాన్ని అందిస్తున్నప్పటికీ నయం కావడం లేదు. దీంతో గజ్వేల్‌లో పెద్ద ఆసుపత్రికి తరలి వస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

సీజనల్ వ్యాధుల పట్ల జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్, ఏఎన్ఎంలు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా ఏపీడమిక్ విభాగం ఏర్పాటు చేసి హెల్ప్ డెస్క్‌ను అందుబాటు తీసుకువచ్చారు. మున్సిపల్, గ్రామపంచాయతీ సిబ్బంది పిచికారి యంత్రాలు శుద్ధి చేస్తున్నారు. గ్రామాల్లో వర్షం నీటితో నిండిన గుంతలను వెంటనే పూడ్చుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా కొంత ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా దోమల తెర వాడుకోవాలని సూచిస్తున్నారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్త ఉండాలని వైద్యశాఖ అధికారులు సూచిస్తున్నారు.

గత మూడేళ్లుగా నమోదైన కేసులు

ప్రస్తుతం సీజన్ కేసులు మూడు నాలుగు డెంగ్యూ కేసులు నమోదు అవుతుండగా 2019 నుంచి 2023 వరకు అధికారులు లెక్కల ప్రకారం డెంగ్యూ 869 కేసులు నమోదయ్యాయి. బోధకాలు 112 కేసులు నమోదు కాగా మలేరియా 9 కేసులు నమోదయ్యాయి. అక్టోబర్ నాటికి లెక్కలు తేలే అవకాశం ఉంది.

ఆకట్టుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నిజాంపేట

1990- 1991 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండల కేంద్రంలోని రేణుక ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఆనాటి విద్య నేర్పిన గురువులను ఆహ్వానించి శాలువాలుకప్పి సన్మానించారు. ఆనాటి రోజులను గుర్తుచేసుకొని ఉపాధ్యాయులు విద్యార్థులు నెమరు వేసుకున్నారు. "ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదువులమ్మ చెట్టు నీడలో " అంటూ పాటలు పాడుకుంటూ డ్యాన్సులు చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మల్లయ్య, బాలయ్య జనార్దన్ రెడ్డి, రాజిరెడ్డిలు మాట్లాడుతూ నిజాంపేట జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుకున్న విద్యార్థులకు మాకు ఆత్మీయ బంధం ఉందన్నారు. మమ్ములను పిలిపించుకొని సన్మానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మీరందరూ ప్రయోజకులై మీ కుటుంబాలు స్థిరపడి మీ పిల్లలను బాగా చదివించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ 33 సంవత్సరాల తర్వాత ఉపాధ్యాయులు విద్యార్థులం అందరం కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆనాడు మాకు చదువు నేర్పిన గురువుల వలన మేము ఈ స్థాయికి ఎదిగామని అందుకు మేము గర్వపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిడి తిరుపతి గౌడ్, గంగా ప్రసాద్, గందె రాజేందర్, డి సంజీవ్, రాగుల బాబు, లింగం, సత్యం, బాల్ నర్సయ్య, వెంకటేశ్వరరెడ్డి, వెంకట్, మంగమ్మ, సుజాత, ప్రసన్న, సృజన శ్రీ, అరుంధతి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- నాలుగేళ్లలో దుబ్బాకను అభివృద్ధి చేసే బాధ్యత నాది
- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

పదేళ్లు ఎంపీగా ఉండి దుబ్బాక ఆత్మ గౌరవాన్ని సిద్దిపేట నాయకులకు తాకట్టు పెట్టినప్పుడు కొత్త ప్రభాకర్ రెడ్డికి గుర్తుకు రాలేదా ప్రోటోకాల్, ఎంపీగా దుబ్బాక నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏంటో చూపెట్టాలని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కోసం విచ్చేసిన మంత్రిని నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు అడగాల్సింది పోయి ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ప్రోటోకాల్ లేదని దొంగ నాటకాలు ఆడుతున్నారన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుబ్బాక ఆత్మగౌరవాన్ని హరీశ్‌రావు కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టినప్పుడు సోయి లేదా అని ఎద్దేవా చేశారు. పదేండ్లు ఎంపీగా ఉండి నియోజకవర్గానికి ఒరగబెట్టిందేంలేదని ఇకనైనా పద్ధతి మార్చుకొని నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని హితవుపలికారు. హైడ్రా పై హరీశ్ రావు మొసలి కన్నీరు కారుస్తున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అనుమతుల వల్లనే అక్రమ నిర్మాణాలు జరిగాయని దాన్ని కప్పిపుచ్చుకోవడానికి హరీశ్ రావు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ కోసం కష్టపడ్డ వారికే నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామన్నారు. అనంతరం గాజులపల్లి, దొమ్మాట, సూరంపల్లి, గోవిందాపూర్, తిర్మలాపూర్ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపురం కనకయ్య యాదవ్, మండల అధ్యక్షులు పడాల రాములు, ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలు, మాజీ మండల అధ్యక్షులు దశరథ్ రెడ్డి, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, నాయకులు మల్లారెడ్డి, పడాల మల్లేశం, సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలోని మమత ఫంక్షన్ హాల్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1996- 1997 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. సుమారు ఈ ఆత్మీయ సమ్మేళనానికి 85 మంది పూర్వ విద్యార్థుల హాజరై చిన్ననాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అనుభూతి పొందారు. చిన్ననాటి చిలిపి చేష్టలు మదిలో కదిలాయన్న అనుభూతిని పొందుతూ సంతోషంగా ఒక్కరి ఒక్కరు పలకరింపులు ఆలింగనాలు చేసుకున్నారు. ప్రస్తుతం జీవిస్తున్న పరిస్థితులలో వారి జీవితాలలో జరుగుతున్న సాధక బాధకాలను ఒకరికొకరు కబుర్లు చెప్పుకుంటూ సంతోషంగా ఆనందంగా సమ్మేళనంలో రోజంతా పాల్గొన్నారు.

మండలంలో భాజపా సభ్యత్వ నమోదు సమావేశం



నవతెలంగాణ- ములుగు

సిద్దిపేట జిల్లా ములుగు మండలంలో భాజపా మండల అధ్యక్షులు మన్నే శ్రీనివాస్, గజ్వేల్ సభ్యత్వ నమోదు ఇంచార్జి కోదడం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల రాములు సూచనల మేరకు ములుగు మండలంలో ప్రతి ఒక్క బూతులో 200 సభ్యత్వ నమోదులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్టీ మండల అధ్యక్షులు అశోక్, మండల ఉపాధ్యక్షులు కొండు నరసింహులు, బట్టు ఎలేందర్ రెడ్డి, మండల కన్వీనర్ కామెడీ శ్రీకాంత్ రెడ్డి, కో కన్వీనర్ సత్తనారి యాదవ్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పల్లె నవీన్, ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

గురువన్న పేటలో మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మహిళలపై లైంగిక దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని ప్రభుత్వాలు దోశులను కఠినంగా శిక్షించ కపోవడంతో మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయనీ అన్నారు. గురువన్న పేటలో మైనర్ బాలికపై లైంగిక దాడులు చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని అతనిపై నిర్భయ యాక్ట్ నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం బాలికకు మెరుగైన వైద్యం చేయించి వారి కుటుంబాన్ని ఆదుకొని, కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అత్తిని శారద, తాడూరి రవీందర్, నాయకులు తేలు ఇస్తారి, వుళ్ళంపల్లి సాయిలు, తాడూరి మల్లేశం, నీల బిక్షపతి, రవి తదితరులు పాల్గొన్నారు

కపూర్ నాయక్ తాండ రైతులకు న్యాయం చేయాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కపూర్ తాండకు చెందిన రైతుల భూముల విషయంలో న్యాయం చేయాలని బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. ఆదివారం కపూర్ నాయక్ తండాకి వెళ్లి రైతుల భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ద్వారా వందల ఏళ్ల నుంచి వ్యవసాయం చేసుకున్నటువంటి గిరిజనుల 932 ఎకరాల భూములను సీలింగ్ భూములుగా నమోదు చేశారని అన్నారు. దీనివల్ల గిరిజన రైతులు ఆపద సమయంలో భూములను అమ్ముకోవడానికి ఛాన్స్ లేకుండా పోయిందన్నారు. దీనిపై హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని తెలియజేశారు. బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్, నాయకులు జేరిపోతుల రవీందర్, రైతులు అజ్మీర్ రాజు, బానోతు సంతోష్, తదితరులు, పాల్గొన్నారు.

తైక్వాండోతో మానసిక ఒత్తిడికి విముక్తి

- కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట ఐఎంఏ హాల్‌లో సిద్దిపేట జిల్లా తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్‌లో 50 మంది విద్యార్థులు పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు జిల్లా తైక్వాండో ఉపాధ్యక్షులు డాక్టర్ పి.రామ్మోహన్ అన్నారు. ఆదివారం తైక్వాండో విద్యార్థులకు బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.రామ్మోహన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కె విశ్వనాథం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రామకృష్ణలు మాట్లాడుతూ తైక్వాండో నేర్చుకోవడం వల్ల మానసిక ఒత్తిడి నుండి విముక్తి లభిస్తుందని, శారీరక దృఢత్వం, ఆలోచన శక్తి, క్రమశిక్షణ పెరుగుతుందని, ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుందని, ఆత్మ రక్షణకు ఆత్మ ధైర్యానికి తోడ్పడుతుందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. దాని ద్వారా విద్యా, ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోటాలో అవకాశం ఉంటుందని, సిద్దిపేట తైక్వాండో విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి, సిద్దిపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. సిద్దిపేట జిల్లా తైక్వాండో కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్, పాల్గొన్నారు.

నేడు ఎఫ్పీసీ సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-మర్కుక్

కొండపోచమ్మ రైతు ఉత్పత్తి దారుల కంపెని లిమిటెడ్ (ఎఫ్పీసీ) మూడవ వార్షిక సర్వసభ్య సమావేశం మండల కేంద్రమైన మర్కుక్ రైతు వేదికలో ఉ.10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎఫ్పీసీ అధ్యక్షులు కాసుల కొండల్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్పీసీ కంపెనీలో సభ్యత్వం పొందిన సభ్యులందరూ హజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. 2023 - 2024 ఏడాది యొక్క ఆర్థిక లావాదేవీల వివరణ ఆమోదం, 2024 - 25 ఏడాది యొక్క భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక చర్చిస్తామన్నారు. సభ్యుల వివరాలు, రైతు సంఘాల వివరాలు, సంస్థ ద్వారా అందించిన సేవలు, వ్యాపారం తదితర అంశాలపై మాట్లాడానున్నట్లు తెలిపారు. సభ్యులందరూ సకాలంలో హాజరవ్వాలని విజ్ఞప్తి చేశారు.

పట్టభద్రులకు ఓటరు అవగాహన



నవతెలంగాణ-గజ్వేల్

వచ్చే మార్చిలో జరగబోయే శాసన మండలి పట్టభద్రుల ఎన్నికలో పాల్గొని ఓటు వేసే పట్టభద్రుల కోసం నిర్వహిం చిన ఓటరు నమోదు అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరి కృష్ణ హాజరయ్యారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రేపటి నుంచి నవంబర్ 6 వరకు ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అంతేకాకు ండా అని,ఆన్లైన్, ఆఫ్లైన్ రెండు విధాలుగా ఉంటుందన్నారు. 2021 లోపు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు అందరూ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు నమోదు కోసం డిగ్రీ సర్టిఫికెట్, పాస్ ఫోటో, ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు ఉండాలని తెలిపారు. ఉమ్మడి నాలుగు జిల్లాలు అయిన మెదక్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరూ అర్హులే అని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, సాదక్ పాషా, వెంకట్ రాంరెడ్డి, స్వామి, అమరేందర్, బీరప్ప పాల్గొన్నారు.

అక్టోబర్ 6న రెడ్డి ప్రజా ప్రతినిధుల సన్మాన మహోత్సవం



నవతెలంగాణ -నంగునూరు

అక్టోబర్ 6న రెడ్డి ప్రజా ప్రతినిధుల సన్మాన మహోత్సవం విజయవంతం చేయాలని సిద్దిపేట రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు ఐలేని మల్లికార్జున్ రెడ్డి, యూత్ అధ్యక్షులు డాకూరి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో రెడ్డి సంఘం నాయకులకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులోని శిల్పకళా వేదికలో జరిగె ఈ కార్యక్రమానికి జిల్లాలోని రెడ్డి సంఘం ప్రజా ప్రతినిధులు, రెడ్డి సంఘం నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘము ఉపాధ్యక్షులు వంగర మల్లారెడ్డి, సతీశ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సంఘము సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు గ్రామంలో పంగ బుచ్చవ్వ అనారోగ్యంతో మరణించిగా వారి కుమారుడు పంగ తిరుపతి రెడ్డిని పరామర్శించారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం





- పాములపర్తి మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పా ములపర్తి గ్రామానికి చెందిన చెక్కలి బాలమణి (68), శర్దని మల్లేష్ (33) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. ఆదివారం పాములపర్తి మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యులను వేరు, వేరుగా పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, నాయకులు క్రాంతికుమార్, రాజయ్య, కిషన్, లక్ష్మణ్, చెక్కల కిష్టయ్య, చెక్కలి చంద్రం, లెంకలి అశోక్, నాగరాజు, యాదయ్య, శేఖర్, తదితరులున్నారు.

తోటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ గ్రామానికి చెందిన యువకుడు నందకిషోర్ చారి అనా రోగ్యం కారణంగా ఇటీవల మరణించా డు. విషయం తెలుసుకున్న తన 1999-2000 బ్యాచ్‌కి చెందిన 10వ తరగతి స్నేహితులు ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి తలా కొంత నగదు జమ చేసుకొని సుమారుగా రూ.54 వేల నగదు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ఇమ్మడి జహంగీర్, మచ్చ నగేష్, మిట్టపల్లి వెంకటేష్ బత్తిని చంద్రశేఖర్, తాటిపాముల మహేష్ విష్ణువర్ధన్, బింగి నర్సింలు, ఇట్టిరెడ్డి, శ్రీధర్ వందేమాతరం భీమరి నర్సింలు , రమేష్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

రేబర్తిలో ట్రాక్టర్ బ్యాటరీల చోరీ



నవతెలంగాణ-మద్దూరు

ట్రాక్టర్ బ్యాటరీలు చోరీకి గురైన సంఘటన మండలంలోని రేబర్తి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితులు నల్ల భూపతి రెడ్డి ,బొమ్మ గాని చంద్రం ,బొమ్మ వెంకటయ్యలు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే తమ పనులు ముగించుకొని తమ ఇంటి ముందర పెట్టుకున్న ట్రాక్టర్ బ్యాటరీలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు వారు తెలిపారు. ఆదివారం ట్రాక్టర్ల వద్దకు వెళ్లి చూడగా ట్రాక్టర్‌కు ఉన్న బ్యాటరీలు లేకపోవడంతో ఆందోళనకు గురైనట్లు వారు తెలిపారు. ప్రభుత్వం వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ట్రాక్టర్ బ్యాటరీ దొంగలను పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఫసలు బీమా ఖతం.. రైతు ఆశలపై నీళ్లు

- ఇక రబీ సీజన్ పైనే ఆశలు

నవతెలంగాణ-గజ్వేల్

ఫసల్ బీమా గడుగు ముగిసింది. దీనిపై రైతులు ఎంతో ఆశలు పెట్టుకున్నప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ఆశలపై నీళ్ల చల్లింది. రైతులకు సంబంధించిన ప్రీమియం చెల్లించకపోవడంతో భీమా చెల్లించే కంపెనీలు ఇప్పుడు దీని ఆమోదించడం లేదు. రబీ సీజన్ లోనైనా ప్రభుత్వం ఫసల్ బీమాకు సంబంధించిన ప్రీమియర్ చెల్లిస్తుందా లేదా అనేది ప్రశ్నార్థం గా ఉంది. ఈ పథకం వానాకాలంలో సీజన్లోనే అమలు చేయాలని రైతులంతా ఎదురు చూశారు. కానీ ఇప్పటివరకు చెల్లించకపోవడంతో మిగతా పంటల పరిస్థితి కూడా అంతే అని చెప్పాలి. ఒకవేళ అమలు చేస్తే గడువు పెంచుతారా లేదా రబీ సీజన్ నుంచి అమలు చేస్తారా అనేది తేలలేదు. సీజన్ ప్రారంభంలోనే 45 రోజులుగా వర్షాలు పత్తా లేకపోవడం వల్ల పంటలు చాలా దెబ్బతిని జరగవలసిన నష్టం జరిగిపోయింది. ఈ సమయంలో ఫసల్ బీమా ఉంటే రైతులకు లాభం ఉండేది. ఐదేళ్లుగా 'ఫసల్ బీమా' అమలుకు నోచుకోక ఏటా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలకు అపార నష్టం సంభవించిన వేళ రైతులకు ఇక దేవుడే దిక్కు అనే పరిస్థితి నెలకొన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విషయాన్ని గుర్తించి పథకాన్ని పునఃరుద్ధరించడానికి నిర్ణయించిన సంగతి తెలిసిం దే. గతంలో ఈ పథకం అమలైనప్పుడు ప్రభుత్వం మొక్కజొన్న ఎకరాకు రూ.25వేల బీమా సౌకర్యాన్ని కల్పించగా రైతు ఇందులో 2 శాతంగా రూ.500 ప్రీమియంగా చెల్లించాల్సివచ్చేది. వరి ఎకరాకు రూ.34వేల బీమా కల్పించగా 2 శాతంగా రూ.680 ప్రీమియం, కంది ఎకరాకు రూ.14వేల భీమా కల్పించగా 2 శాతంగా రూ. 280 ప్రీమియం, పత్తికి ఎకరాకు రూ.1750 ప్రీమియం చెల్లించాల్సి వచ్చేది. పెరిగిన ఈ ప్రీమియం కూడా ప్రస్తుతం ప్రభుత్వమే భరించడానికి నిర్ణయించింది. కొత్తగా అమలుచేయబోతున్న పథకంలో గతంలో ఉన్న మొక్కజొన్న పంటతో పాటు వరి పంటను కూడా గ్రామం యూనిట్‌గా తీసుకొని బీమా వర్తింపజేయనున్నారు. పత్తి, మొక్కజొన్న ఇతర పంటలను మండలం యూనిట్‌గా తీసుకోనున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సందర్భంలో పథకం నిబంధనల ప్రకారం రైతులకు పరిహారం చెల్లింపులు జరుగుతాయి. ఏదేమైనా రైతులకు ఖరీఫ్లో నష్టపోయిన పంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ సాయం ఏ స్థాయిలో చేస్తాయో చూడాలి.



ప్రభుత్వం సూచించిన విధంగా ముందుకు వెళ్తాం.
గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్

ఫసల్ బీమా విషయంలో ప్రభుత్వం సూచించిన విధంగా ముందుకు వెళ్తాం. ప్రభుత్వ ఆదేశాల మేరకే నిర్ణయాలు ఉంటాయి. ప్రస్తుతం వానకాల పంట కాలం దగ్గర పడ్డది. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న దాని రైతులకు వివరిస్తాం.

ఇక్కడి చెరువులనే మొదట నింపాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప



నవతెలంగాణ-చేర్యాల

కొమురవెల్లి మండలం ఐనపూర్ గ్రామ శివారులో గల తపస్ పల్లి రిజర్వాయర్ ద్వారా ప్రతిపాదిత ఆయకట్టు పరిధిలోని చేర్యాల పట్టణం, చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూలిమిట్ట మండలాలలోని గ్రామాల చెరువుల్లో నీటిని నింపిన తర్వాతే ఇతర ప్రాంతాలకు విడుదల చేయాలని చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఆదివారం చేర్యాల పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు అనంతుల మల్లేశం, ముస్త్యాల నాగేశ్వరరావులతో కలిసి చైర్ పర్సన్ స్వరూప మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రిజర్వాయర్ నీటితో ఈ ప్రాంతంలోని చెరువులను నింపడం వల్ల రైతులు లక్షల టన్నుల వరి పంటను పండించి సంతోషంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడి చెరువులను నింపకుండానే పక్క నియోజకవర్గమైన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తపస్ పల్లి నీటిని తన నియోజకవర్గానికి తరలించడాన్ని వెంటనే నిలిపివేయాలని అన్నారు. ఈ ప్రాంత రైతుల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమైనా అభిమానం ఉంటే చేర్యాల ప్రాంతంలోని చెరువులను నింపిన తర్వాత ఇతర ప్రాంతాలకు నీటిని విడుదల చేస్తే బీఆర్ఎస్‌కు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే నీటిని నిలిపివేయాలన్నారు. దీనిపై ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు వెంటనే స్పందించాలన్నారు. లేనియెడల ఈ ప్రాంత రైతులతో కలిసి బీఆర్ఎస్ ఉద్యమించడం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలపై భారం..కార్పొరేట్‌కు లాభం

- ప్రత్యామ్నాయ విధానాలతో ప్రజా సమస్యల పరిష్కారం
- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై ధరల భారం పెంచి, కార్పొరేట్ సంస్థలకు లాభం వచ్చేల ప్రధాని మోడీ పని చేస్తున్నారని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య విమర్శించారు. సీపీఐ(ఎం) పట్టణ శాఖ మహాసభ ప్రజా సంఘాల కార్యాలయం గజ్వేల్‌లో జరిగింది. ఈ సందర్భంగా సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ అంతర్జాతీయంగా చమురు బ్యారెల్ ధర 70 డాలర్ తగ్గిన పన్నులు విధిస్తూ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించడం లేదని విమర్శించారు. రైతులకు, కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకువచ్చి ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారన్నారు. బంగారు బాతులాంటి ప్రభుత్వ రంగ సంస్థలు నేషనల్ పైప్ లైన్ మానిటైజేషన్ పేరుతో తక్కువ ధరకు అంబానీ అదానీలకు కట్టబెట్టారన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు కోత విధించి అనేక రకాల నిబంధనలు పెట్టారని తెలిపారు. పెరుగుతున్న అవసరాలు పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ పథకం విస్తరించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణం ఆటో డ్రైవర్లకు వ్యతిరేకంగా హిట్ అండర్ గ్రౌండ్ చట్టం తీసుకురావడం జరిగిందని డ్రైవర్లకు నష్టం చేసే విధంగా ఉందన్నారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులందరికీ సమగ్ర బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్న రోజులు దోపిడీ ఉంటుందని దోపిడి ఉన్న రోజులు పేదల ఎజెండాగా ఎర్రజెండా పోరాటం చేస్తుందని అన్నారు. ప్రత్యామ్నాయ ప్రజా అనుకూల విధానాల కోసం చెప్పారు. గజ్వేల్ పట్టణంలో రింగ్ రోడ్డు పూర్తి చేయాలని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అనర్హుల పేర్లు తొలగించి వెంటనే ఇవ్వాలని, రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు మధ్యతరగతి ఉద్యోగుల నిర్మించాలని ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు రంగారెడ్డి, వెంకట చారి, స్వామి, ప్రవీణ్, రాజు, భాషయ్య, రమేష్, బాబా, రాణి, వెంకటేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మాటల అభివృద్ధి కాంగ్రెస్ చేతల అభివృద్ధి

- చిన్న గుండవెల్లిలో నీటి ఎద్దడికి బోరు మంజూరి
- కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి
- స్థానిక ఎన్నికలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి
- కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

బీఆర్ఎస్ మాటల అభివృద్ధి కాంగ్రెస్ చేతల అభివృద్ధి అని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చిన్న గుండవెల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో నీటి కొరతను తగ్గించేందుకు గాను బోరుబావి డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న పూజల హరికృష్ణను గ్రామస్తులు ఘనంగా స్వాగతించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే మొదటగా రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించామన్నారు. అదేవిధంగా రెడ్డి కమ్యూనిటీ సంఘం కోసం రూ.10 లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభించుకున్నామన్నారు. ఎస్సీ కాలనీలో నీటి కొరత ఉన్న విషయాన్ని తాను గ్రామానికి వచ్చిన సమయంలో కాలనీవాసులు చెప్పారని, ఆనాడు కాలనీవాసులకు ఇచ్చిన హామీలో భాగంగా నేడు పనులు ప్రారంభం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నీటి కొరత తగ్గి ప్రజలు సంతోషంగా ఉండాలనేదే తమ కోరిక అన్నారు. కాలనీవాసుల కోరిక మేరకు త్వరలోనే ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మరింతగా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ ఎల్లప్పుడు ప్రజలకు సేవ చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నాననీ, ఏలాంటి సమస్య ఉన్నా స్థానిక నాయకుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ నాయకులు గరిపల్లి రాములు, అంజిరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పద్మారెడ్డి, సదాశివారెడ్డి, కనకయ్య లక్ష్మి, బాబేశ్, అత్తు, కలిం, కాలనీ వాసులు భూపతి, నర్సయ్య, దుర్గయ్య, మురళీ, బాబు, రవి, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తపాస్ పల్లి రిజర్వాయర్ నీళ్లు తరలిస్తే సహించబోం

- ప్రతిపక్షంలో ఒక మాట అధికారంలో ఒక మాట
- మద్దూరు, దూళ్మిట్ట, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి





నవతెలంగాణ-మద్దూరు

జనగామ నియోజకవర్గంలోని కొమురవెల్లి, మండలంలోని తపాస్ పల్లి, రిజర్వాయర్ నుంచి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తన నియోజకవర్గానికి గోదావరి నీళ్లు తరలిస్తే సహించే ప్రసక్తే లేదని మద్దూరు, దూళ్మిట్ట, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరిలు వేరువేరు ప్రకటనలో తెలిపారు. ప్రకటనలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి నంగునూరు, కొండపాకకు గోదావరి నీళ్ల తరలిస్తు న్ననని గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి రాగానే ఆలేరు నియోజకవర్గానికి గోదావరి నీళ్ల ఎలా తరలిస్తారని వారు ప్రశ్నించారు. నియోజకవ ర్గంలో ఉన్న రిజర్వాయర్లను గోదావరి నీళ్లతో నింపి రిజర్వాయర్ల కాల్వల ద్వారా చెరువులో కుంటలు నింపి రైతులకు సాగునీరు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. పొలాల కు నీళ్ల లేక ఎంతో మంది రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం రిజర్వాయర్లు చెరువులు కుంటలు నింపడంలో నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుందని వారు పేర్కొన్నా రు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవతో తపాస్ పల్లి రిజర్వా యర్‌లో గోదావరి నీళ్లు నింపితే రైతులకు సాగునీరు అందించకుండా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తన నియోజకవర్గానికి గోదావరి జలాలు కుడికాలువ తరలించడం హేయమైన చర్య అని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జనగామ నియోజక వర్గంలోని అన్ని రిజర్వాయర్లను నింపి గ్రామాల్లోని చెరువులో కుంటలు నింపాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను ఏకం చేసి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో వాహనదారుడికి గాయాలు

- చికిత్స కోసం ఆస్పత్రికి తరలింపు



నవతెలంగాణ-బెజ్జంకి

రోడ్డు దాటుతున్న వాహనదారుడిని కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలోని రాజీవ్ రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు గుండారం గ్రామానికి చెందిన కొంపల్లి నరసయ్య(50)తన వాహనంపై రోడ్డు దాటుతున్న క్రమంలో సిద్దిపేట నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న ఎర్టీగా కారు ఢీ కొనడంతో తీవ్ర గాయాలైయ్యాయి. ఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి బాధితుడిని కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు. ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

పీఆర్టీయూ సంఘం ఉపాధ్యాయుల హక్కులను కాపాడుతుంది

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి
- జిల్లా అధ్యక్షులుగా ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శశిధర్ శర్మ ఎన్నిక



నవతెలంగాణ-సిద్దిపేట

పీఆర్టీయూ సంఘం ఉపాధ్యాయుల హక్కులను కాపాడుతుందని, వారి సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేసిందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి అన్నారు. కొండ మల్లయ్య గార్డెన్లో ఆదివారం జిల్లా నూతన పీఆర్టీయూ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి కొత్త నిర్వచనాన్ని ఇచ్చినానని అన్నారు. గత పాలనలో సీఎంతో మాట్లాడి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేసినట్లు తెలిపారు. అంతకుముందు ఏ నాయకులు కూడా నేరుగా సీఎంతో మాట్లాడలేదని అన్నారు. కరోనా సమయంలో ఎంతోమంది మరణిస్తే దగ్గరుండి దహన సంస్కారాలు చేయించానని, సంఘ నిర్మాణానికి పునరంకితమై పని చేస్తున్నానని అన్నారు. ఏ ఉపాధ్యాయునికి సమస్య ఉన్న అందుబాటులో ఉన్నానని అన్నారు. పండిత్, పీఈటీలను అప్గ్రేడ్ చేసినట్లుగా 25 మంది కంటే ఎక్కువగా విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఎస్‌జీటీ ఉపాధ్యాయులను హెచ్ఎంలుగా పదోన్నతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. 2008 డీఎస్సీ ద్వారా నియామకమయ్యే వారిని రిలీవ్ కానీ పోస్టుల వేకెన్సీ లలో మాత్రమే నియమిస్తారని అన్నారు. ప్రభుత్వం రేషనలైజేషన్ విధానాన్ని ఉపసంహరించుకోనున్నదని తెలిపారు. మనలో 57 సంఘాలు ఉండడం వల్ల ఐక్యంగా ఉండలేకపోతున్నామని, పని చేస్తే అది ఎలా నైనా ప్రభుత్వం ఇస్తుందని, పని చేయకుంటే తిట్టడం జరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలు వర్తింపచేయాలని సీఎంను కోరినట్లు తెలిపారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న వారిని, ఎంఈఓ లుగా ఎంపికైన వారిని సన్మానించారు. నూతన కార్యవర్గం..పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులుగా మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శశిధర్ శర్మ, అసోసియేట్ అధ్యక్షులుగా లింగారెడ్డి, నాగరాజు, భాగ్యమ్మ, ఉపాధ్యక్షులుగా రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి, ఓదేలు, రఫీ, రాధిక, కార్యదర్శులుగా అశోక్, అంజిరెడ్డి, బాలకిషన్, తిరుపతి, నవీన్, కవితలు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని పీఆర్టీయూ సభ్యులు ఘనంగా సన్మానించారు.

కొండా సురేఖ జోలికివస్తే ఉరికించి కొడుతాం

- టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గూడూరి శ్రీనివాస్



నవతెలంగాణ-సిద్దిపేట

పద్మశాలి ముద్దుబిడ్డ, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తాను ఇన్చార్జి మంత్రిగా ఉన్న సిద్దిపేటలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సందర్భంగా, స్థానిక పార్లమెంటు సభ్యులు రఘునందన్ సిద్దిపేట, దుబ్బాక ప్రాంతాల్లో చేనేత సమస్యలు అనేకం ఉన్నాయని నూలు దండతో మీకు సమస్యల మాల వేస్తున్నాను అని చెబితే, దానిని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని ఉరికించి కొడతామని టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గూడూరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తన నివాసంలో ఆయన మాట్లాడుతూ ఒక తమ్ముడు అక్కకు రాఖీ కట్టినట్టుగానే రఘునందన్ రావు చేనేత సమస్యలు తీర్చండి అని నూలు దండ వేస్తే, హరీశ్‌రావు, కేటీఆర్‌ల పెంపుడు కుక్కల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ, నూలుదండను, పద్మశాలి ఆడబిడ్డను అగౌరవ పరుస్తున్నారని ఆవేద వ్యక్తి చేశారు. విష ప్రచారం చేస్తున్నది ఆపక పోతే మీరు వేసుకున్న బట్టలు విప్పి ఊరేగి స్తామని హెచ్చ రించారు. హరీశ్, కేటీఆర్‌లు పవి త్రమైన నూలు దండ గురిం చి చరిత్ర తెలుసుకోవాల ని, ఈరోజు నూలు అనేది లేకపోతే మానవాళికి మాన రక్షణకు వస్త్రమే లేదని అన్నారు. సిరిసిల్ల, సిద్దిపేట మెజారిటీగా పద్మశాలీలు ఓట్లు వేస్తే బావా బామ్మర్దులు ఇన్ని రోజులు అధికారాన్ని అనుభవించారని, మీకు ఓటు వేసి గెలిపించిన మెజారిటీ పద్మశాలి సమాజాన్ని, మా ప్రతినిధిగా ఉన్న పద్మశాలి ఆడబిడ్డను సురేఖమ్మను అవమానపరిచిన మిమ్మల్ని ఉరికిం చి కొట్టడం ఖాయమని అన్నారు. ఇప్పటికైనా మీ విష ప్రచా రాన్ని ఆపకపోతే అన్ని జిల్లా కేంద్రాల్లో మీ దిష్టిబొమ్మలు దహనం చేస్తామని, అదేవిధంగా మీ ఇంటి ముందు నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చ రిస్తున్నాము. బేశరత్ గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

సైబర్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలి

- గజ్వేల్ సీఐ బి.సైదా



నవతెలంగాణ-తొగుట

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ సీఐ బి. సైదా అన్నారు. ఆదివారం గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీ వేములఘాట్ గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సైబర్ నేరాలు జరుగుతున్న క్రమంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కల్పించమన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి గంజాయి, మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించమన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకుంటున్నారని పేర్కొన్నారు. రకరకాలుగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, అన్నిటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏమరపాటుగా ఉంటే సైబర్ నేరగాళ్ల వలలో చిక్కినట్లే అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపించే బ్లూ కలర్ లింక్స్, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే రెస్పాండ్ కావద్దన్నారు. మన బ్యాంకు డీటెయిల్స్ ఓటీపీ నెంబర్లు ఎవ్వరికీ చెప్పవద్దని సూచించారు. సైబర్ నేరస్తుల వలలో చాలామంది ఉద్యోగస్తులు యువకులు, విద్యార్థినిలు మహిళలు మోసపోతున్నారని తెలిపారు. సైబర్ నేరాల నివారణ గురించి తెలంగాణ పోలీసులు సైబర్ సెల్ కోఆర్డినేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మీకు తెలిసిన వారెవరైనా, మీ బంధువులు మీ స్నేహితులు సైబర్ నేరాల బారిన పడితే 24 గంటల లోపు 1930 కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు. సిద్దిపేట జిల్లాలో సైబర్ నేరాల నివారణ గురించి షీటీమ్ సిబ్బంది, పోలీస్ కళాబృందం కనువిప్పు అనే కార్యక్రమాల ద్వారా పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతిరోజూ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేములగట్ గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయుల సమ్మేళనం



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే పూర్వ విద్యార్థుల ఆత్మీయుల సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం గజ్వేల్ మండలం అహ్మది పూర్ గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ1989-1990ఏడాది లో పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థు లు గౌరారం సెవెన్ హిల్స్ బ్యాంకె ట్ హాల్‌లో పూర్వ విద్యార్థులు ఆపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించ మన్నారు. ఆత్మీయ సమ్మేళనం తో 34 ఏళ్ల తరువాత నాటి వారంతా ఒక చోట చేరి కలుసుకున్నా రన్నారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని ,విద్య బుద్దులు నేర్పిన గురువులు ఉపాధ్యాయులు, మరవలే మన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, దివాకర్, బగార్ రెడ్డి, వెంకట్ గౌడ్, వీర ప్రతాప్ గౌడ్, రాజ్ రెడ్డి, తదితరులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి మెమెం ట్ లను అందజేసి వారి ఆశీస్సులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో విద్యార్థులు ఆర్గనైజర్స్, పి, బాలచంద్రం , టి వెంకటయ్య, డి.కిష్టయ్య, ఏ, మల్లయ్య, నరసింహ చారి, ఈవెంట్ ఆర్గనైజర్, చంటి , విద్యార్థులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 30 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

నిందితుడిని అరెస్ట్ చేసాం



- శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వ్యక్తి పై కేసు నమోదు
- నిందితుడి ఇంటిపై దాడి చేసిన 9 మందిపై కేసు నమోదు..
- సీపీ. డాక్టర్ బి. అనురాధ

నవతెలంగాణ- సిద్దిపేట అర్బన్

కొమురవెల్లి మండలం గురవన్నపేట గ్రామంలో శనివారం సాయంత్రం మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి లైంగిక దాడి చేసిన ఘటనలో నిందితుడిపై బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు సీపీ. డాక్టర్ బి. అనురాధ తెలిపారు. ఆదివారం సీపీ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ లైంగిక దాడికి గురైన బాలికను మెడికల్ ట్రీట్మెంట్ కోసం సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి అన్ని రకాల చికిత్సలు చేయించడం జరుగుతుందని, బాధితురాలితో పాటు, ఆమె తల్లిదండ్రుల స్టేట్మెంట్ రికార్డ్ చేయడం జరిగిందని తెలిపారు. కాగా గోప్యంగా ఉంచాల్సిన ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయడంతో పాటు, త్వరలోనే అతడిపై రౌడీ షీట్ కూడా తెరవనున్నట్లు, నిందితుడి ఇంటిపై దాడిచేసి వస్తువులను పగలగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించినందుకు 9 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీపీ తెలిపారు.

రైతు సంక్షేమానికి కృషి చేస్తాం



- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్

రైతు సంక్షేమానికి కృషి చేస్తామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ లో కాంగ్రెస్ కార్యకర్తల నాయకుల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే అనేక హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేశారని చెప్పారు. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. పార్టీకి కష్టపడ్డ కార్యకర్తలకు దశలవారీగా ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ జకీర్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా సైనిక వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు

నవతెలంగాణ-సిద్దిపేట



అభయ జ్యోతి మనోవికాస కేంద్రంలో జిల్లా సైనిక వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు గురించి అన్ని మండలాల నుంచి వచ్చిన సభ్యులతో తాత్కాలిక కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నట్లు అధ్యక్షులు సురేందర్ రెడ్డి తెలిపారు. ఉపాధ్యక్షులుగా గూడూరు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా నల్లా రాంరెడ్డి, సంయుక్త కార్యదర్శి గా స్కైలాబ్ రెడ్డి, నీలం చంద్రం, కోశాధికారిగా దాసరిపల్ల జోజి, ముఖ్య సలహాదారులుగా ఎమ్ వెంకట్ రాంరెడ్డి, బాలరాజు, సురేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు.

పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షునికి మండల అధ్యక్షులు శుభాకాంక్షలు

నవతెలంగాణ-తొగుట

పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షునిగా సాయిరి రాంబా బు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఈ ఎన్నిక పట్ల తొగుట మండల పీఆర్టీయూ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శులు సురేం దర్ రెడ్డిలు అభినందనలు తెలిపారు. వారితో పాటు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు హనుమా రెడ్డి, సోమ గారి నాగిరెడ్డి, మల్లారెడ్డి, రమేష్, వెంకట గౌరారెడ్డి, గౌరీ శంకర్ రెడ్డి, సిద్దేశ్వరులు శుభా కాంక్షలు తెలిపారు.

నిరుపేదకు లక్ష్మీ ఫౌండేషన్ చేయూత

- అనారోగ్య పాలైనా గుజ్జేటి సాయి
- ఆర్థిక సాయం అందజేసిన లక్ష్మీ ఫౌండేషన్.


నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



పేద బడుగు బలహీన వర్గాల కోసం లక్ష్మీ ఫౌండేషన్ అనునిత్యం పనిచేస్తుందని ఫౌండేషన్ అధినేత మార్కంటి కనకయ్య ముదిరాజ్ అన్నారు. ఆదివారం వార్డుకు చెందిన గుజ్జేటి సాయికి రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో లక్ష్మీ ఫౌండేషన్ ముందు వరుసలో ఉంటుందన్నారు. వార్డు ప్రజలే కాకుండా సమస్య ఎక్కడున్నా నిరుపేదలై ఉంటే తమ వంతు బాధ్యతగా తోచిన సాయాన్ని చేస్తామన్నారు. ప్రజ్ఞాపూర్ మూడో వార్డుకు చెందిన గుజ్జేటి సాయి కిడ్నీలు పనిచేయక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో తండ్రిని కోల్పోయి తల్లి పై ఆధారపడి బ్రతుకుతున్నారని పేర్కొన్నారు. వారికి చేదోడు వాదోడుగా ఉండేందుకు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెతుకు నర్సింలు, వేణు, గుజ్జేటి అశోక్, తదితరులు ఉన్నారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తొగుట



రోడ్డు ప్రమాదంలో తీవ్రం గా గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న మిత్రు నికి ఆర్థిక సాయం అందించారు. ఆదివా రం మండలంలోని వెంకట్రావు పేట గ్రామానికి చిన్ననాటి స్నేహి తుడు సిల్వరీ రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రం గా గాయపడ్డారు. చికిత్స పొందిన అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న తొటి స్నేహితులు పూర్వ విద్యార్థు లు కలిసి రమేష్‌ను పరామర్శించారు. తల కొంత డబ్బులను జమ చేసి రూ. 10200 ఆర్థిక సాయం అందించారు. అనంతరం అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో రవీందర్, నర్సింలు, నర్సింహారెడ్డి, గోవర్ధన్ తదితరులు ఉన్నారు

గజ్వేల్- ధర్మారెడ్డిపల్లి రోడ్డు బాగు చేయండి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ నుంచి ధర్మారెడ్డి పల్లి మీదుగా చేగుంటకు వెళ్లే ఆర్ అండ్‌బీ రోడ్డును బాగు చేయాలని బీజేపీ గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం రైల్వే బ్రిడ్జి వద్ద తేలిన ఇనుప చివ్వల వద్ద నిరసన తెలిపారు. రైల్వే అధికారులు, ఆర్అండ్‌బీ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సుమారు నెలరోజులు కావస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగేష్, కనకరాజు, మనోహర్, స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి నిత్యావసర సరుకులందజేత

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని ఎల్లంప ల్లిలో సంగెం శ్రావణి ఇటీవల మృతి చెందింది. ఆదివారం శివసేన యువజన సంఘం కార్య వర్గ సభ్యులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులను సహాయంగా అందజేశారు. సంఘం అధ్యక్షులు గుబిరే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గుబిరే హరి ప్రకాష్, అంతటి రాకేష్, కార్యదర్శి ఎలిగే సతీష్, సహాయ కార్యదర్శి చంద్రం, సభ్యులు పాల్గొన్నారు.


కుక్క అడ్డు రావడంతో రోడ్డు ప్రమాదం

నవతెలంగాణ-రాయపోల్



కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పిన ద్విచక్ర వాహనం వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఆదివారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన బిక్షపతి సూరంపల్లి నుంచి వడ్డేపల్లి వెళు న్న క్రమంలో ముబారస్ పూర్ గ్రామ శివారులో రోడ్డుకి కుక్క అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో కాలుకి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు స్థానికులు 108 కి సమాచారం అందించారు. దౌల్తాబాద్ 108 అంబులెన్స్ సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ భాను పైలట్ జనార్ధన్ అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎమర్జెన్సీ మెడికల్ అత్యవసర సమయంలో108 సేవలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, కోఆర్డినేటర్ ఆఫ్రోజ్ తెలిపారు.

అపూర్వం పూర్వ విద్యార్థుల కలయిక



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-87 విద్యా సంవత్సం ంలో పదవతరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం సిద్దిపేట పట్టణంలో నిర్వహిం చారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా అనాటి మధురస్మృతు లను గుర్తు చేసుకున్నారు. తమ స్నేహబంధాన్ని నెమరువేసుకున్నారు. దీంతో పాటుగా ఒకరి సుఖ సంతోషాలు మరోకరితో పంచుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

మురుగు కనుమరుగు ఎప్పుడు..?

- మున్సిపాలిటీలో పూర్తికాని పనులు
- నిధుల కొరుతతో నిలిచిపోయిన పనులు





నవతెలంగాణ-గజ్వేల్

అడుగడుగున గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మురుగు రోడ్లపై పారుతుందని గత ప్రభుత్వంలో కేసీఆర్ దృష్టి పెట్టి అండర్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. నిధుల కొరుతతో పాటు కేసీఆర్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాకపోవడంతో మురుగు మరుగున పడ్డది. దీంతో స్థానిక ప్రజలు మురుగు ఎప్పుడు కనుమరుగవుతుందని చర్చించుకుంటున్నారు. 60 శాతం పనులు పూర్తయినప్పటికీ మరో 40 శాతంకు నిధులు అవసరం ఉండగా పనులు నిలిచిపోయాయి. పూర్తిచేసిన 60 శాతం పనులు కూడా అక్కడక్కడ ఇంకా మైనర్ రిపేరింగ్లు నిలిచిపోయాయి. సిబ్బంది కొరత, కాంట్రాక్టర్కు బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు నిలిపివేసి వెళ్లిపోయారు. మున్సిపాలిటీని మురుగు రహితంగా తీర్చిదిద్దడానికి 2018 ఆగస్టు 1న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి మాజీ సీఎం కేసీఆర్ ఎస్‌డీఎఫ్ (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్) ద్వారా రూ.99 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో గజ్వేల్, ప్రజ్ఞాపూర్ గ్రామాల్లో 2020 జూన్ నెలలో 138 కిలోమీటర్ల మేర భూగర్భ మురుగునీటి పైప్లైన్ వ్యవస్థతో పాటు నాలుగు చోట్ల ఎస్టీపీ (సేవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్)ల నిర్మాణం చేపట్టారు. మొదట్లో విడుదలైన రూ.99కోట్లతో పనులతో పూర్తి కాక అంచనాలు అమాంతంగా పెంచారు. నిజానికి ముందున్న ప్రతి పాదనల్లో 138 కిలోమీటర్ల పైప్ లైన్ విస్తరణ పనులు చేపట్టాల్సి ఉండగా. కేవలం 90కిలోమీటర్ల పైప్ లైన్ విస్తరణకే నిధులు సరిపోయాయని, పట్టణంలో ఇంకా పనులు చేపట్టాల్సిన కాలనీలు ఉన్నాయని, వీటిల్లో అంతర్గత పైప్ లైన్లను నిర్మించాల్సి ఉన్నదని చెబుతూ అంచనా వ్యయం పెంచాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా అదనంగా రూ.56 కోట్ల నిధులు తెప్పించారు. పెంచిన నిధులతో 90కిలో మీటర్ల నుంచి 130కిలో మీటర్లకు పైగా పైప్ లైన్ పనులు పూర్తి చేశామని అధికారులు చెబుతున్నారు. అయినా పట్టణంలోని పలు కాలనీల్లో పనులు వందశాతం పూర్తి కాలేదు. నిజానికి 9వేల ఇళ్లకు యూజీడీ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉండగాఇప్పటి వరకు 8,632 కనెక్షన్లు ఇచ్చామని అధికారులు చెబుతున్నారు. దీనిని బట్టి ఇంకా 300కుపైగా ఇళ్లకు కనెక్షన్లు పెండింగ్లో ఉన్నాయి. కొన్ని నెల లుగా కొత్త కనెక్షన్ల కోసం ప్రజలు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

చివరి దశలో ..

యూజీడీ పనులు చివరి దశలో నిలిచిపోవడానికి బిల్లుల చెల్లింపుల్లో జాప్యమే కారణమని తెలుస్తోం ది. పనులు పూర్తి చేయలేక సదరు కాంట్రాక్టర్ చేతులెత్తేసినట్లు తెలిసింది. ఇకపోతే... అధికారుల నిర్లక్ష్యం కారణంగా యూజీడీ పనుల తీరుపై మొదటి నుంచి విమర్శలు వస్తూనే ఉన్నాయి. గతేడాది జూలై నెలలో కురిసిన వర్షాలకు పట్టణంలోని లక్ష్మీప్రసన్ననగర్, సిరిఎస్ క్లేవ్, ప్రజ్ఞాపూర్ తదితర కాలనీల్లో మురుగు నీరు యూజీడీ చాంబర్ల నుంచి ఉబికి బయటకు వచ్చాయి. దీనివల్ల రహదారులపై దుర్గంధం వ్యాపిస్తోంది. పనుల్లో సరైన ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడింది. మరోపక్క పైప్‌లైన్‌ల కోసం తీసిన గుంతలు సక్రమంగా పూడ్చక పట్టణంలోని పలు కాలనీల్లో అంతర్గత రహదారులు దెబ్బతిన్నాయి. మరో కీలక మైన అంశమేమిటంటే యూజీడీని కొన్ని నెలలుగా నిర్వహిస్తున్నారు. కానీ ఎక్కడైనా చాంబర్ల నిండితే వాటిని క్లియర్ చేయాల్సిన జెట్టింగ్ యంత్రాలు మూడు రావాల్సి ఉంది. ఇప్పటివరకు రాక పోవడంతో చాంబర్లను క్లియర్ చేయకపోవడంతోనే ఈ దుర్గంధానికి కారణం. అధికార యంత్రాంగం మున్సిపల్ అధికారులు పట్టించుకోని మిగతా 40 శాతం పనులు పూర్తిచేయాల్సిన అవసరం ఉంది.

ఫాసిజం వైపు పాలకులు



- కవులు ప్రతిపక్షంగా ఉండాలి
- సాహిత్యకారుడు, పత్రికా సంపాదకులు కే. శ్రీనివాస్

నవతెలంగాణ-సిద్దిపేట

దేశం ఫాసిజం వైపు పోతుందని ప్రముఖ సాహిత్యకారులు , పత్రికా సంపాదకులు కే .శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళా ఆడిటోరియం (గద్దర్ ప్రాంగణం)లో ఆదివారం మంజీర సంఘం 38వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అప్రకటిత సంక్షోభం నడుస్తుందని, ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని, జాతీయ ఉద్యమ విలువలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్వేషాలు పెరుగుతున్న పరిస్థితుల్లో ఆధునిక భారతాన్ని నిర్మించడం అనివార్యమన్నారు. పాలకులు మారుతున్నప్పటికీ మార్పు కోసం కవులు ప్రతిపక్షంగా వ్యవహరించాలని చెప్పారు. రాజకీయ , సామాజిక , ఆర్థిక రంగాల్లో తెలంగాణ తనం ఉండాలన్నారు. అవాంఛనీయ పరిస్థితులు కమ్ముకుంటున్న నేపథ్యంలో కవులు , రచయితలు మేలుకోవాలని , పాలకులను మేలుకొలపాలని సూచించారు. సాహిత్యంలో వ్యక్తీకరణ , సృజనాత్మకత బాగున్నప్పటికీ వస్తు దారిద్యం ఉన్నదని అన్నారు .ప్రత్యేక రాష్ట్ర అవతరణ కాంక్షను జ్వలింపజేసిన మంజీరా రచయిత సంఘం ఇప్పుడు మరింత బాధ్యతగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా పురోగమించాలని సూచించారు. మాజీ శాసనసభ్యులు , తెలంగాణ ధూంధాం సారథి రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ఆలోచనలకు పదును పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. గోసతో వచ్చిన తెలంగాణను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. టీఎన్జీవో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు దేవి ప్రసాద్ మాట్లాడుతూ భావితరాలకు మరసం కరదీపికగా వర్ధిల్లాలని కోరారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మాట్లాడుతూ మరసం కవులు ,కళాకారులు , రచయితలు జర్నలిస్టులను తయారు చేసిందని చెప్పారు. తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాలేశ్వరం శంకరం మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. సభకు అధ్యక్షత వహించిన మరసం అధ్యక్షులు రంగాచారి మాట్లాడుతూ 37 వసంతాల నుంచి సాహిత్య సృజనకు పరిమితం కాకుండా, ప్రజా ఉద్యమాలను పర్వాల తొక్కిస్తున్న తమ సంఘం మరింత బాధ్యతగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా టి ఎన్జీవోల సంఘం అధ్యక్షులు పరమేశ్వర్, మరసం ప్రధాన కార్యదర్శి సిద్దంకి యాదగిరి , టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి , తోట అశోక్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ రచించిన జయ జయహే తెలంగాణ పాటల పుస్తకం , మరసం కవులు రచించిన జోట పాటలు కవితా సంకలనాన్ని , సిద్దంకి యాదగిరి కథ మూడు గుడిసెల పల్లె పుస్తకాన్ని కే శ్రీనివాస్, నందిని సిద్దారెడ్డి, దేశపతి శ్రీనివాస్, విరాహత్ అలీ లు ఆవిష్కరించారు. అంతకుముందు మంజీరా రచయితల సంఘం పతాకాన్ని సంఘ అధ్యక్షులు రంగాచారి, ముఖ్య అతిథులు అందరూ ఆవిష్కరించారు.

అవమానాలు చూస్తుంటే గుండె బరువు ఎక్కుతుంది

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య
- షెడ్యూల్ క్యాస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో బక్కి వెంకటయ్యకు ఆత్మీయ సన్మానం



నవతెలంగాణ-సిద్దిపేట

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ గా అవకాశం కల్పించడంతో తన జన్మ ధన్యమైందని, దళితులకు జరుగుతున్న అవమానాలు చూస్తుంటే గుండె బరువెక్కుతుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఆదివారం షెడ్యూల్ క్యాస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో బక్కి వెంకటయ్యకు ఆత్మీయ సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి హరీశ్‌రావు సహకారంతోనే తనకు ఇంత గొప్ప అవకాశం వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగిన తనకు వాట్సాప్ మెసేజ్ పెడితే అక్కడ ప్రత్యక్షమై వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు మాట్లాడుతూ సమాజంలో చదువుతోనే వ్యక్తికి గౌరవం ఏర్పడుతుం దన్నారు. చదువు ప్రాముఖ్యత ఏమాత్రం తెలియని ఆ రోజుల్లోనే ఎడ్యుకేషనల్ సొసైటీని ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప కార్యక్రమమని, అందుకు వ్యవస్థాపకులు మహంకాళి, నారాయణ, రామస్వామి, పొన్నమల్ల రాములు లను అభినందించారు. తమతో కలిసిమెలిసి తిరిగిన బక్కి వెంకటయ్య రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ గా నియమించబడడం తమకు ఎంతో గర్వకారణం అని ఫౌండేషన్ సభ్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్, మద్దెల నర్సింలు, ఉడుత మల్లేశం, మెట్ల శంకర్, ఎల్లేష, చెట్లపల్లి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావ్ పై తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదు

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు గురించి తప్పుడు మాటాలు మాట్లాడితే ఊరుకునేది లేదని, ఆ స్థాయి మీకు లేదని ఇప్పటికయినా కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని బీఆర్ఎస్వీ మండల కో ఆర్డినేటర్ తప్పేట పర్శరాములు స్పష్టం చేశారు.ఆదివారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాటా డుతూ స్థాయి మరిచి మాట్లాడటం వల్ల వారి స్థాయిని పొందలేరని కేవలం మీ పార్టీలో మీ ఉనికి కోసం మాట్లాడటం వల్ల ప్రజలకు న్యాయం జరగదు అని విమర్శిం చారు. ప్రజలకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి పదవులు పొందడం వల్ల స్థాయి పెరగదు అని వాపోయారు.ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని, 100 రోజుల్లో హామీలు నెరవేరుస్తామని 10 నెలలు అయిన ఏ ఒక్క హామీలను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఆరోపించారు. స్వచ్ఛందంగా రైతులు ధర్నాకు వస్తే అది చూసి ఓర్వలేక, మింగుడు పడక మీటింగ్ కు వచ్చిన వారు రైతులే కాదు పార్టీ కార్యకర్తలు అని రైతులను హేళన చేయడం మీకు కరెక్టు కాదని హితవుపలికారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి సిద్దిపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, బీఆర్ఎస్వి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి దేవులపల్లి కృష్ణలు పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల మధ్య సయోధ్య లేదు

- రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలి
- బీఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి




నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల మధ్య సయోధ్య లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రజలు అయోమయానికి గురవుతున్నారని బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన చేయడంలో పూర్తిగా విఫ్లమయ్యారని కనీసం మంత్రులతో సయోధ్య లేదని వెంటనే ఆయన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేదల ఇండ్లు కూల్చడం ఏమిటని మంత్రులు, సీఎం తమ్ముడు ఇండ్ల ముచ్చట ఏమిటని ప్రశ్నించారు. సీఎం తమ్ముడికి నోటీస్ ఇచ్చి సమయం ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్, అధికారు లు పేదలకు ఎందుకు సమయం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. పింఛన్ రూ 4 వేల, మహిళా భరోసా కింద రూ. 2500 ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి హైడ్రో నాటకాలు ఆడుతునా న్నరని విమర్శించారు. వచ్చిన పది నెలల్లోనే కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు అవినీతి అక్రమాలకు పాల్పడుతునా న్నరని విమర్శించారు. రైతులను మోసం చేస్తున్నారని అన్నారు.

నిర్వాసితులపై తన్నీరు కన్నీరు ఎందుకు..?

- హరీశ్‌రావు పై నిర్వాసితుల మండిపాటు



నవతెలంగాణ-గజ్వేల్

కొండపోచమ్మ, మల్లన్న సాగర్ నిర్వాసితుల ను నిండా ముంచిన మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు ముసలి కన్నీరు ఎందుకని నిర్వాసితులు హైతుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, భాను ప్రకాష్ రావు అన్నారు. ఆదివారం గజ్వేల్ లో కాంగ్రెస్ నాయకులు బండారు శ్రీకాంత్రావు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిర్వాసితుల హక్కుల సాధన కొరకు సీఎం రేవంత్ రెడ్డి పోరాటం చేసినట్లు వారు గుర్తు చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ గాంధీ మార్గంలో పోరాటం చేసినట్లు వారు తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్వాసితులపై దాడులు లాఠీచార్జి చేసినప్పుడు హరీశ్‌రావు కన్నీరు ఎక్కడ పోయిందని విమర్శించారు. రెండు ప్రాజెక్టుల కోసం అనేక గ్రామాలను తొలగించిన ఘనత గత ప్రభుత్వమే అన్నారు. భూములు, గ్రామాలు ఖాళీ చేస్తే ఉపాధి కల్పిస్తామని గొర్రెలు, బర్రెలు, ట్రాక్టర్లు ఇస్తామని మాయమాటలు చెప్పినారన్నారు. నిర్వాసితులను అన్ని విధాల మోసం చేసినట్లు వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ రెడ్డి, శ్యాంసుందర్, స్వామి, అశోక్, కర్ణాకర్, బాబు, రామస్వామి, సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీలు ఫెయిలైన వ్యక్తికి చెలిమి ఫౌండేషన్ చేయూత

- రూ.15 వేలు ఆర్థిక సాయం



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

కడుపేదరికంలో కాలం వెల్లదీస్తున్న నా కుటుంబాన్ని చెలిమి ఫౌండేషన్ చేయూతను అందించిందని కిడ్ని బాదితుడు గుజ్జెటి సాయి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో గుజ్జెటి కుటుంబాన్ని చెలిమి ఫౌండేషన్ పలకరించింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు మంగిలిపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 70వ కార్యక్రమం ప్రజ్ఞాపూర్ నిర్వహించమన్నారు. గ్రామానికి చెందిన గుజ్జెటి సాయి రెండు కిడ్నీ లు ఫెయిల్యూర్ అయి అనారోగ్యంతో బాధపడుతు న్నారన్నారు. అదే గ్రామానికి చెందిన చెలిమి ఫౌండేషన్ సభ్యులు మంగళం పల్లి సత్యనారాయణ, ఇతర మిత్రులు విషయాన్ని తెలిపరన్నారు. వారి వివరాలు తెలుసుకోగా ఆర్థిక స్థితి బాగాలేదని, వారు చాలా నిరుపేద కుటుంబం అని తెలుసుకున్నామన్నారు. వారికి చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 3 వేల500 విలువ కల్గిన నిత్యావసర సరుకులు, రూ.11 వేల500 నగదును మొత్తంగా రూ.15 వేలు అందచేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి దొంతుల ఆనంద్, జనరల్ సెక్రటరీ చేపూరి సంతోష్ , ఉపాధ్యక్షులు కొండాపురం యాదగిరి, సభ్యులు గుర్రం తులసీ దాస్ , గుంటుకు శ్రీనివాస్, పెదూరి శ్రీనివాస్, పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వంటేరు

- ప్రజ్ఞాపూర్ అనారోగ్యంతో వ్యక్తి మృతి
- రూ.5 వేలు ఆర్థిక సాయం
- బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి




నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన తౌటి నాగరాజు(45) గత కొంతకాలంగా అనారోగ్య బారిన పడ్డారు. గత ఏడాది కాలంగా ఆరోగ్యపరంగా ఎన్నో ఇబ్బందులు పడ్డారు. తన వృత్తిని గత నాలుగేళ్లుగా వదిలేసి ఆసుపత్రి చుట్టు తిరుగుతూ, చివరకు శనివారం మృతి చెందాడు. ప్రజ్ఞాపూర్ గ్రామస్తులు మృతి చెందిన నాగరాజు దహన సంస్కారాల కోసం చందాలు వేసుకొని కార్యం నిర్వహించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎఫ్డీసీ, బీఆర్ఎస్ గజ్వేల్ నియో జకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రజ్ఞాపూర్ మృతుడి నివాసా నికి వెళ్లారు. మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజే స్తూ, ధైర్యం చెప్పారు. అనంతరం రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. అతని మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆత్మ శాంతించాలని కోరారు. ఆయన వెంట మూడవ వార్డు కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య, సాయిబాబా, ఎల్లా శ్రీనివాస్, వడ్డేపల్లి ప్రసాద్, సుధాకర్, తదితరులు ఉన్నారు.

ఎన్‌సీసీ ద్వారా విద్యార్థి జీవితానికి క్రమశిక్షణ

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న సీఏటీసీవీ క్యాంపును 33 తెలంగాణ బెటాలియన్ సంగారెడ్డి కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రమేష్ సరియల్ లాంచనంగా ప్రారంభించారు. ఆదివారం గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి 600మంది క్యాడేట్స్ పాల్గొంటున్న ఈ శిబిరంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. విద్యార్థి జీవితానికి క్రమశిక్షణ ఐక్యమత్యం ఎంతో అవసరమని ఎన్‌సీసీ క్యాంపు ద్వారా సైనిక వ్యవస్థ విధానం తెలియజేయడంతో పాటు విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించే అవకాశం ఉందని తద్వారా వారు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు. ప్రతినిత్యం చేసే కవాతు సాధన వల్ల విద్యార్థికి దేహదారుద్యంతోపాటు క్రమశిక్షణ అలబడుతుందని శిబిరంలో భాగంగా వివిధ అంశాల మీద ఏర్పాటు చేసే విస్తృత ఉపన్యాసాల వల్ల సామాజిక తెలిపాంశ. క్యాంప్ ద్వారా వనరుల సక్రమ వినియోగము సర్దుబాటు మనస్తత్వము కలిగి విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పీఎంఎస్ రావు, సుబేదార్, మేజర్ రామ్ హరి ఇతర ఆర్మీ అధికారులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



గజ్వేల్ మండలం జాలిగామ ప్రభుత్వ పాఠశాల 2007-2008 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చేసుకున్నారు. ఆదివారం గజ్వేల్ లోని ఒక ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 16 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఒక చోట చేరి చిన్ననాటి మధుర స్మృతులు జ్ఞాపకం చేసుకున్నారు. చిన్న నాడు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను సన్మానించి జ్ఞాపక అందజేశారు. ప్రతి ఏటా ఇలాగే ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నర్సింలు, బాలరాజు, నవీన్ చారి, జనార్ధన్, మురళీ, తదితరులు పాల్గొన్నారు

నేడు ఎస్‌జీఎఫ్ హ్యాండ్ బాల్ క్రీడాకారుల ఎంపికలు

నవతెలంగాణ-సిద్దిపేట

నేడు హుస్నాబాద్ లోని మినీ స్టేడియంలో ఉమ్మడి జిల్లా అండర్ 14, 17 విభాగాలలో హ్యాండ్ బాల్ క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రెటరీ సౌందర్యలు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఉదయం 9 గంటలకు, ఒరిజినల్ బోనఫైడ్ తో హాజరుకావాలని సూచించారు